RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక


ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :259 | గురువారం 06 జూన్ 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



2లో

హైదరాబాద్‌లో మారిన వాతావరణం



2లో

మా అసోసియేషన్ నుండి నటి హేమ సస్పెండ్



# రాష్ట్రంలో పార్టీ జయాపజయాలకు నాదే బాధ్యత...

- వారి ఆత్మగౌరవాన్ని భాజపాకు తాకట్టు పెట్టిన కేసీఆర్ కుటుంబం
- 'గులాబీ' ఓట్లను కమలదళానికి బదలాయించారు
- మోదీ గ్యారంటీని ప్రజలు తిరస్కరించారు
- డిసెంబరు 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు
- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

2లో

భారాస ఎమ్మెల్యేలు ఆత్మప్రబోధానుసారం వ్యవహరించాలి"అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకున్న భారాస.. లోక్‌సభ ఎన్నికల్లో మూడు శాసనసభ సెగ్మెంట్లలోనే ఆధిక్యం కనబరిచింది. భారాసను అంతర్ధానం చేసి.. భాజపాను గెలిపించేందుకు కేసీఆర్ తమ పార్టీ ఓట్లు బదలాయించారు.

## రూ.700 కోట్లలో ఎవరి వాటా ఎంత?

గొర్రెల సరఫరా పథకం కుంభకోణం విలువను రూ.700 కోట్లుగా గుర్తించిన అవినీతి నిరోధకశాఖ.. దర్యాప్తును ముమ్మరం చేసింది. ఒక ప్రభుత్వ పథకంలో ఇంత భారీ మొత్తం కొల్లగొట్టడం వెనక 'పెద్దల' పాత్ర తప్పనిసరిగా ఉండి ఉంటుందని అనుమానిస్తోంది.



- గొర్రెల పథకం కుంభకోణం సొమ్ము పంపకాలపై అనిశా దృష్టి
- మొహిదుద్దీన్ బ్యాంకు లావాదేవీల పరిశీలన
- పెద్దల పాత్రను నిగ్గు తేల్చే అవకాశం

2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసును సుమోటోగా స్వీకరణ

పలువురికి నోటీసులు జారీ



**హైదరాబాద్, మనసాక్షి:**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్థుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి.

# 17వ లోక్‌సభ రద్దు

## ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్



**న్యూఢిల్లీ,మనసాక్షి:**భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను‘ అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.

# నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్



నా గురించి మాట్లాడే ముందు జాగ్రత్త

మీడియా సమావేశంలో ఎంపి రఘునందన్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్,మనసాక్షి:** పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని సమాజానికి తెలుసు అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు విమర్శలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సొంత జిల్లాల్లో ఎమ్మెల్సీ, ఎంపీ గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి పొంకణాలు కొడుతున్నారని, నేను ఎవరి దయాదాక్షణ్యాల మీద గెలవలేదన్నారు. మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు రేవంత్ రెడ్డి చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే మాట్లాడని రేవంత్ రెడ్డి కి మెదక్ గురించి ఎందుకు..? అని, హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో నీళ్ల మంత్రిగా ఉన్న హరీష్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయావు..? అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా..'ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీనే. రఘునందన్ రావు జై తెలంగాణ అని రోడ్డు ఎక్కినోడు, ఉద్యమంలో పాల్గొన్నాడు. రఘునందన్ రావుపై మాట్లాడేటప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఎనిమిది చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా. హరీష్ రావు నాకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలి. నీలం మధు హరీష్ రావు శిష్యుడు కాదా..? నీలం మధును బలిపశువును చేసింది రేవంత్ రెడ్డి కాదా..? నీలం మధును హరీష్ రావు, రేవంత్ రెడ్డి కలిసి బకరాను చేశారు అని ఆయన అన్నారు.

తెలంగాణ పౌరుషం ఉంటే..

25 రోజుల్లో కేసీఅర్, హరీష్ రావును రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయించాలని, రఘునందన్ రావు గురించి మాట్లాడే తప్పుడు

రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు రఘునందన్ రావు. రేవంత్ రెడ్డి కన్న రెండు ఆకులు ఎక్కువే చదివా అని ఆయన వ్యాఖ్యానించారు.

# దిల్లీలో మళ్లీ కీలకంగా చంద్రబాబు

- కొత్త ప్రభుత్వ ఏర్పాటులో మళ్లీ ముఖ్య భూమిక
- ఆయన ఏం చెబుతారోనని ఆసక్తి కనబరిచిన జాతీయ మీడియా
- స్పీకర్, మంత్రి పదవులపై పెదవి విప్పని తెదేపా అధినేత
- తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌తో చంద్రబాబు



2లో

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు దాదాపు మూడు దశాబ్దాల తరువాత మళ్లీ దిల్లీలో కీలకంగా మారారు.




మిర్యాలగూడ న్యూరో
సూపర్ స్పెషాలిటి హాస్పిటల్
నరముల, మెదడు, వెన్నుముక, పక్షవాతం, ఫిట్స్ వ్యాధులకు ప్రత్యేక వైద్య చికిత్సలు

ఉచిత వైద్య శిబిరం

తేది : 07-06-2024 శుక్రవారం రోజున ఉ॥ 10గం॥ల నుండి సా॥ 5 గం॥ ల వరకు

దీర్ఘకాలికంగా నరాల,మెదడు, మెన్నుముక, పక్షవాతం, ఫిట్స్ సమస్యలతో బాధపడుతున్నారా...?
షుగర్ వల్ల వచ్చే నరాల సమస్యలతో మరియు అన్ని రకాల దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్నారా...?
ఇంకా ఇతర సమస్యలతో బాధపడుతున్నారా...? అయితే సంప్రదించండి

- నరాల పరీక్ష (NCS)
- Thyroid profile (T3 T4 TSH) థైరాయిడ్ పూర్తి పరీక్ష
- రక్త పరీక్ష (CBP)
- మూత్రము పరీక్ష (CUE)
- (PLBS) తినకముందు షుగర్ పరీక్ష
- (FBS) తిన్న తర్వాత షుగర్ పరీక్ష



అన్ని పరీక్షలు కలిపి ~~రూ॥ 3800~~ రూ॥ 599/-
డాక్టర్ గారి కన్సల్టేషన్
కాని వారి వారి అవసరాలను బట్టి మాత్రమే

నోట్ : పక్షవాతం వచ్చిన పేషంటును 3 గం॥ల నుండి 4.30 గం॥ల లోపు తీసుకొనివస్తే Thrombolysis ద్వారా పూర్తిస్థాయిగా తగ్గించబడును.

డా॥ శ్యామ్ జె ఆర్ సి
సీనియర్ న్యూరో ఫిజీషియన్
M.D, DM ( NEURO )
Reg.No. 65546
నరాల మరియు వెన్నుపూస వైద్యనిపుణులు

హై బిపితో బాధపడుతున్నవాళ్ళు ఒక్కసారి న్యూరో డాక్టర్ గారిని సంప్రదించగలరు.
నరాల, ఫిట్స్, పక్షవాతము మరియు వెన్నుముక సమస్యలకు ప్రతిరోజు వైద్యసేవలు
డా॥ సి. అశోక్‌రెడ్డి పిల్లల ఆసుపత్రి, 1st ఫ్లోర్, డాక్టర్స్ కాలనీ, మిర్యాలగూడ - 508207
Ph: 08689 232333, 85006 32333



# మా అసోసియేషన్ నుండి నటి హేమ సస్పెండ్

**హైదరాబాద్:** టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ 'మా' అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మా అసోసియేషన్ అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్ పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు. అయితే డ్రగ్స్ కూడా సప్లై చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో అనేకల్ నాల్గో అడిషనల్ సివిల్, జేఎంఎఫ్‌సీ కోర్టులో హేమను హాజరుపరిచారు. ఇందులో భాగంగా ఆమెకు జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# రాష్ట్రంలో పార్టీ జయాపజయాలకు నాదే బాధ్యత

హైదరాబాద్: "అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకున్న భారాస.. లోక్‌సభ ఎన్నికల్లో మూడు శాసనసభ సెగ్మెంట్లలోనే ఆధిక్యం కనబరిచింది. భారాసను అంతర్ధానం చేసి.. భాజపాను గెలిపించేందుకు కేసీఆర్ తమ పార్టీ ఓట్లు బదలాయించారు. భారాస ఎమ్మెల్యేల ఆత్మగౌరవాన్ని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు భాజపాకు తాకట్టు పెట్టి.. ఆ పార్టీతో బేరసారాలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా భారాస శాసనసభ్యులు తమ ఆత్మప్రబోధానుసారం వ్యవహరించాలి" అని పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భారాసకు పార్లమెంటులో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారని, ఇంత దుర్భర పరిస్థితి దాపురించిందంటే.. కేసీఆర్ నాయకత్వాన్ని, ఆయన కుటుంబాన్ని తెలంగాణ సమాజం ఎంతగా తిరస్కరిస్తోందో వారు ఆలోచించాలన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు కడియం కావ్య, మల్లు రవి తదితరులతో కలిసి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు."మేం అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లోనే మాపై అనేక ఆరోపణలు చేసిన భారాసకు తెలంగాణ ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కుట్రపూరితంగా వ్యవహరించినందుకు ప్రజలు పూర్తిగా తిరస్కరించారు. ఇప్పటికైనా కేసీఆర్ తన వ్యవహార శైలి మార్చుకోవాలి. ప్రతిపక్షంగా సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కుటుంబ స్వార్థం కోసం, పార్టీ మనుగడ కోసం, అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు. మీరు ఆత్మాహుతి దళాలుగా మారి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలనుకుంటే.. రాష్ట్రంలో, కేంద్రంలో చట్టసభల్లో కనుమరుగై కాలగర్భంలో కలిసిపోతారు" అని హెచ్చరించారు.మా వంద రోజుల పాలనపై ప్రజల్లో విశ్వాసం"శాసనసభ ఎన్నికల్లో 64 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని, ఒకచోట మిత్రపక్షమైన సీపీఐని ప్రజలు గెలిపించారు. 39.5 శాతం ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రజా పాలనకు ఆమోదం తెలిపారు. ఆ తర్వాత వంద రోజుల్లో ఆరు గ్యారంటీల్లోని 5 హామీలను అమలు చేసి.. భవిష్యత్ కార్యాచరణను వివరించి.. లోక్‌సభ ఎన్నికల బరిలో దిగాం. ఈ ఎన్నికలు మా వంద రోజుల ప్రజా పాలనకు రెఫరండమని విస్పష్టంగా చెప్పాం. మేమిచ్చిన గ్యారంటీలు, మా పాలన నచ్చితే.. మరింత బలం చేకూర్చేలా తీర్పు ఇవ్వాలని కోరాం. చాలామంది సన్నిహితులు, శ్రేయోభిలాషులు రెఫరండం అనడం సరైంది కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కానీ, ప్రజల పట్ల ఉన్న విశ్వాసం, పార్టీ నాయకులు, కార్యకర్తల పట్ల ఉన్న నమ్మకంతో లోక్‌సభ ఎన్నికలు మా పరిపాలనకు రెఫరండమే అని పునరుద్ఘాటించాను. మా నమ్మకమే ఇప్పుడు నిజమైంది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో 8 నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఓట్ల శాతం పెరిగింది. మా పరిపాలన బాగుందని ప్రజలు మెచ్చుకున్నారని ఈ ఫలితాలతో అర్థమవుతోంది. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ గెలిపించి.. ప్రజలు మాకు మరో ఎమ్మెల్యే సీటు ఇచ్చారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 3 సీట్లను గెలుచుకోగా.. ఈ ఎన్నికల్లో 8 సీట్లు ఇచ్చి ఆశీర్వదించారు. లోక్‌సభ ఎన్నికల్లో మేం ఆశించిన దానికంటే కొన్ని సీట్లు తక్కువగా వచ్చాయి. ఈ ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివి. ఇప్పటివరకు రోజుకు 18 గంటలు పనిచేశాం. ఇకనుంచి మరో రెండు గంటలు అదనంగా పనిచేస్తాం. రాష్ట్రంలో పార్టీ జయాపజయాలకు పూర్తి బాధ్యత నాదే.భాజపా కోసం భారాస ఆత్మబలిదానం

2019లో భాజపా 4 ఎంపీ సీట్లలో గెలిస్తే.. ఈ ఎన్నికల్లో 8 స్థానాల్లో విజయం సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో 13.90 శాతం ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో 35 శాతానికి పెంచుకుంది. భాజపాను గెలిపించేందుకు భారాస నాయకులు ఆత్మబలిదానం చేసుకున్నారు. 2001లో తెదేపాకు కేసీఆర్ రాజీనామా చేసి, సిద్దిపేటలో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి.. 2023 డిసెంబరు వరకూ సిద్దిపేట శాసనసభ నియోజకవర్గంలో ప్రతిసారీ భారాసకు 25-30 వేల నుంచి 1.20 లక్షల వరకూ మెజారిటీ వచ్చింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హరీశ్‌రావు తన ఓట్లను పూర్తిగా భాజపాకు బదిలీ చేశారు. సిద్దిపేట సెగ్మెంట్‌లో భారాస అభ్యర్థికి సుమారు 65 వేల ఓట్లు వస్తే.. భాజపా అభ్యర్థి రఘునందన్‌రావుకు 63 వేలు వచ్చాయి. ఇక్కడ భారాస 2,500 ఓట్లు మాత్రమే ఎక్కువగా సాధించింది. ఇప్పటివరకూ సిద్దిపేట నియోజకవర్గంపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారాస.. కేసీఆర్, హరీశ్‌రావులు తమ ఓట్లను భాజపాకు బదిలీ చేయించడం ద్వారా బలహీనవర్గాలకు చెందిన అభ్యర్థిని ఓడించారు. భారాస అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారు. సిద్దిపేటలో తక్కువ ఓట్లు రావడం వల్లే మెదక్ లోక్‌సభ స్థానంలో మేం ఓడిపోయాం. అసెంబ్లీ ఎన్నికల్లో 37.5 శాతం ఓట్లు పొందిన భారాస.. ఈ ఎన్నికల్లో 16.5 శాతానికి పడిపోయింది. 21 శాతం భారాస ఓట్లను భాజపాకు బదిలీ చేశారు. తద్వారా 8 లోక్‌సభ స్థానాల్లో భాజపా గెలిచింది. వీటిలో ఏడింటిలో భారాస డిపాజిట్లనూ కోల్పోయింది. ఫీనిక్స్ పక్షిలాగా మళ్లీ పుంజుకుంటామని కేటీఆర్ అంటున్నారు. ఇప్పుడు బూడిదయ్యారు. మళ్లీ పుట్టేదేమీ లేదు. ఇక బూడిదే మీకు మిగిలింది. మోదీ కరిష్మాకు కాలం చెల్లింది

కేంద్రంలో 2014, 2019లలో తమ విధానం, సిద్ధాంతం, మ్యానిఫెస్టోపై భాజపా నేతలు ఓట్లు అడిగారు. ఈ ఎన్నికల్లో మోదీ గ్యారంటీ పేరుతో ఏక వ్యక్తి నాయకత్వంలో వారు ప్రజల్లోకి వెళ్లారు. దీంతో సీట్ల సంఖ్య 303 నుంచి 240కి పడిపోయింది. మోదీ గ్యారంటీకి వారంటీ అయిపోయిందని, ఆయన కరిష్మాకు కాలం చెల్లిందని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాముడి పేరు మీద ఓట్ల అడిగిన భాజపాకు దేవుడు కూడా గుణపాఠం చెప్పాడు. ఈ ఎన్నికల్లో ఎన్‌డీఏకు 42.9 శాతం ఓట్లు వస్తే.. ఇండియా కూటమికి 41.1 శాతం అంటే దాదాపు సమానంగా వచ్చాయి. సీట్లు కూడా పోటాపోటీగా వచ్చాయి. 140 కోట్ల ప్రజల తిరస్కరణకు గురైన మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదు. ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చేస్తున్న డిమాండ్. విలువలు కలిగిన నాయకుడిగా.. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తిగా.. హుందాగా రాజీనామా చేసి తప్పుకొంటే ఆయనకు గౌరవం ఉంటుంది. మూడోసారీ ప్రధానిగా ఉంటానని, కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉంటానని అంటే.. వారు చెబుతున్న రాజకీయ విలువలు చెప్పడానికి మాత్రమేనని, ఆచరించడానికి కాదని దేశ ప్రజలు విశ్వసించాల్సి వస్తుంది.

ప్రభుత్వాన్ని కూల్చే కుట్రను కేసీఆర్ చేస్తూనే ఉంటారుప్రభుత్వాన్ని కూల్చే కుట్రను కేసీఆర్ నిరంతరం చేస్తూనే ఉంటారు. ఆయన ఒక రాజకీయ జూదగాడు. కుట్రలు, కుతంత్రాలతో మహారాష్ట్రలో శివసేనను మోదీ చీల్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే..

ఈ ఎన్నికల్లో ఆయన తీరును అక్కడి ప్రజలు తిరస్కరించారు. ఆ అనుభవం దృష్ట్యా తెలంగాణలో అదే తరహా ప్రయోగం చేస్తారా? లేదా? అన్నది చూడాలి. ప్రపంచంలోనే కేసీఆర్ అత్యంత అవినీతిపరుడని మోదీయే గతంలో ఆరోపించారు. ఆయనతో ఎలా జట్టుకడతారో ప్రజలకు భాజపా నాయకులు వివరించాలి. వీటన్నింటినీ విశ్లేషించడానికి సమయం పడుతుంది.

# దిల్లీలో మళ్లీ కీలకంగా చంద్రబాబు

దిల్లీ: తెదేపా అధినేత చంద్రబాబునాయుడు దాదాపు మూడు దశాబ్దాల తరువాత మళ్లీ దిల్లీలో కీలకంగా మారారు. ఈ నెల 4న వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమిలో రెండో అతిపెద్ద పార్టీగా తెలుగుదేశం అవతరించడం, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఆ పార్టీ మద్దతు అవసరమవడంతో జాతీయ మీడియా మొత్తం చంద్రబాబు వైపు మోహరించింది. బుధవారం ఎన్డీయే సమావేశంలో పాల్గొనడానికి దిల్లీకి వచ్చిన చంద్రబాబును ఎయిర్‌పోర్టులో కాలు పెట్టినప్పటినుంచి తిరిగి వెళ్లేంతవరకూ అనుసరించింది. భాజపా ఎక్కువ లోక్‌సభ స్థానాల సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజారిటీ మార్కు 272కు ఇంకా 32 సీట్ల దూరంలో నిలిచిపోవడంతో మిత్రపక్షాల మద్దతు మోదీకి అనివార్యమైంది. గత రెండు పర్యాయాలూ సొంత మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఆయనకు చంద్రబాబు, నీతీశ్‌కుమార్ లాంటి వారి మద్దతు ఇప్పుడు అనివార్యం కావడంతో జాతీయ మీడియా మొత్తం వీరిద్దరిపైనే దృష్టిసారించి.. వారు ఏం చెబుతారా అని ఆసక్తిగా ఎదురుచూసింది. గతంలో యునైటెడ్ ఫ్రంట్ నేతృత్వంలో దేవేగౌడ, ఐకే గుజ్రాల్ ప్రభుత్వాల ఏర్పాటులో, 1998, 1999లో వాజపేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు కీలకపాత్ర పోషించారు. వాజపేయీ హయాంలో రాష్ట్రపతిగా అబ్దుల్‌కలాంను ప్రతిపాదించడంలోనూ ముఖ్యభూమిక ఆయనదే. ప్రాంతీయపార్టీగా ఉన్నప్పటికీ 1984లో లోక్‌సభలో ప్రధానప్రతిపక్ష పాత్ర పోషించిన తెలుగుదేశం ఆ తర్వాత నుంచి అవసరం వచ్చిన ప్రతిసారీ ఏదో రూపంలో జాతీయపార్టీలతో సమానంగా దిల్లీలో కీలకపాత్ర పోషిస్తూ వచ్చింది. వీపీసింగ్, దేవేగౌడ, ఐకే గుజ్రాల్, వాజపేయీ, మోదీ మొదటిదఫా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామిగా ఉంది. 1991లో పీవీ నరసింహారావు ప్రభుత్వం మనుగడ సాగించడంలోనూ తెదేపా ఎంపీల్లో వచ్చిన చీలిక ప్రధాన భూమిక పోషించింది. 2004, 2009ల్లో మన్మోహన్‌సింగ్, 2019లో మోదీ ప్రభుత్వ ఏర్పాటులో మాత్రమే తెదేపా నామమాత్రంగా ఉండిపోయింది. గతంలో తమ మద్దతుతో ఏర్పడిన ఏ ప్రభుత్వానికీ తెదేపా అర్ధంతరంగా మద్దతు ఉపసంహరించలేదు. 2014లో మోదీకి పూర్తిస్థాయి మెజారిటీ ఉన్న నేపథ్యంలో ప్రత్యేకహోదా అంశంపై మాత్రమే ఏడాది ముందు బయటికొచ్చింది. తరవాత 2019లో ఎవరికి వారు పోటీ చేసి, 2024 ఎన్నికల ముంగిట కలిసి కూటమిగా ఏర్పడి ఏపీలో ప్రభంజనం సృష్టించడంతోపాటు, కేంద్రంలో కీలకభూమిక పోషించే స్థాయిలో ఎంపీ స్థానాలను తెదేపా గెలుచుకుంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఎన్డీయే కూటమిలో కొనసాగుతారా? ఇండియా కూటమి ఏదైనా మంచి ప్రతిపాదన చేస్తే అటువైపు మళ్లుతారా అన్న చర్చ దిల్లీ స్థాయిలో తీవ్రంగా జరగడంతో ఆ విషయంపై స్పష్టత కోసం జాతీయ మీడియా ప్రతినిధులు మొత్తం ఆయన చుట్టూ మూగిపోయారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు మీడియా ప్రతినిధులు పోటీపడ్డారు.

# రూ.700 కోట్లలో ఎవరి వాటా ఎంత?

హైదరాబాద్: గొర్రెల సరఫరా పథకం కుంభకోణం విలువను రూ.700 కోట్లుగా గుర్తించిన అవినీతి నిరోధకశాఖ.. దర్యాప్తును ముమ్మరం చేసింది. ఒక ప్రభుత్వ పథకంలో ఇంత భారీ మొత్తం కొల్లగొట్టడం వెనక 'పెద్దల' పాత్ర తప్పనిసరిగా ఉండి ఉంటుందని అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో అనిశా తదుపరి దర్యాప్తునకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ పథకానికి అనధికారిక కాంట్రాక్టర్‌గా వ్యవహరించిన లొలొన కంపెనీ నిర్వాహకుడు మొహిదుద్దీన్.. కేసు నమోదైన వెంటనే దుబాయ్‌కు పారిపోయిన విషయం తెలిసిందే. అతడిని తిరిగి రప్పించేందుకు అనిశా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేయించింది. అతడిని విచారిస్తే పెద్దల పాత్రపై కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తోంది. కొట్టేసిన సొమ్మును ఎవరెవరు పంచుకున్నారో తేల్చేందుకు.. అరెస్టయిన నిందితుల, మొహిదుద్దీన్ బ్యాంకు లావాదేవీలపై అనిశా దృష్టిసారించింది.

అనుకూలమైన అధికారులను నియమించుకుని..

ఈ కేసులో కామారెడ్డి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకుడు డా.రవి, మేడ్చల్ జిల్లా పశువైద్యశాఖ సహాయ సంచాలకుడు డా.ఎం.ఆదిత్య కేశవసాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జలశాఖ అధికారి పసుల రఘుపతిరెడ్డి, వయోజన విద్యాశాఖ ఉపసంచాలకుడు సంగు గణేశ్, పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు అంజిలప్ప, సహాయ సంచాలకుడు కృష్ణయ్యను గతంలోనే అరెస్ట్ చేశారు. రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్యకు ఎండీగా పనిచేసిన రాంచందర్‌నాయక్‌తోపాటు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ఓఎస్డీగా పనిచేసిన కల్యాణ్‌ను ఇటీవలే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి ప్రభుత్వంలో పశుసంవర్ధక శాఖను పర్యవేక్షించిన పెద్దల ఆశీస్సులతో ఉన్నతాధికారులను మొహిదుద్దీన్ గుప్పిట పెట్టుకున్నట్లు అనిశా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తద్వారా శాఖలో తమకు అవసరమైన పోస్టుల్లో అనుకూలమైన అధికారులను నియమించుకుని కుట్రలకు తెర లేపినట్లు గుర్తించారు. గొర్రెల కొనుగోలు మొదలు, డబ్బుల్ని సరఫరాదారుల ఖాతాల్లో కాకుండా మొహిదుద్దీన్ బినామీల ఖాతాల్లో పడేలా రికార్డుల్ని తారుమారు చేయడంలో ఈ అధికారులు కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. ఒక్కో యూనిట్‌లో మొహిదుద్దీన్ ముఠా సుమారు రూ.33 వేల వరకు కొట్టేసినట్లు బహిర్గతమైంది. చాలా యూనిట్లను సరఫరా చేయకుండానే మొత్తం నిధుల్ని స్వాహా చేసినట్లు తేలింది. ఈ క్రమంలో పలువురికి రూ.కోట్లలో వాటాలు ముట్టాయి. ప్రభుత్వ నిధులను తొలుత మొహిదుద్దీన్ బినామీల ఖాతాలకు మళ్లించినట్లు వెల్లడి కావడంతో అనిశా అధికారులు వాటిని విశ్లేషించడం ద్వారా కీలక సమాచారం రాబట్టారు.

# కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

**న్యూఢిల్లీ:** మధ్యంతర బెయిల్ కోసం దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ కోర్టు తిరస్కరించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ అభ్యర్థన చేసుకున్న సంగతి తెలిసిందే.

దానిపై ఇప్పటికే వాదనలు విన్న న్యాయస్థానం తీర్పు ఈరోజుకు వాయిదా వేసింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చుతూ తాజాగా ఆదేశాలు ఇచ్చింది. జూన్ 19 వరకు జ్యుడిషియల్ కస్టడీని పొడిగింది. జైలు అధికారులు ఆయన వైద్య అవసరాలు చూసుకోవాలని కోర్టు ఆదేశించింది. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

## సాయంత్రం అనూహ్యంగా భారీ వర్షం

**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరంలో ఉన్నట్లుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. జంటనగరాలలో చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండవేడి బాగానే ఉండగా, అయితే సాయంత్రం కాగానే ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దీనితో నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇక జంట నగరలలో కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం ఇలా అనేక ప్రాంతాల్లో గాలి ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఇక సిటీ మరో వైపు చూస్తే.. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, పాత బస్తీ, మలక్ పేట, నాంపల్లి, నారాయణగూడ, బషీర్ బాగ్, అబిడ్స్ ప్రాంతాల్లో కూడా ఎడతెరపి కూడిన వర్షం కురుస్తోంది. దింతో నగరంలోని అధికారులు అప్రమత్తయ్యారు. ముఖ్యంగా వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరారు. గత రెండు మూడు రోజులుగా ఉదయంపూట వాతావరణం వేడిగా ఉన్న సాయంత్రం అయ్యేసరికి వరసలు కురుస్తున్నాయి. దీనితో నగర ప్రజలు కాస్త ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడంతో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. మూడు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. అదేరోజు అటు ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోనూ గత మూడు రోజుల నుంచి ఏదో చోట తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వాన పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కొన్ని మార్గాల్లో ఇబ్బంది పడ్డారు. అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, కూకట్ పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సరూర్ నగర్, సైదాబాద్ లలో వర్షం పడుతోంది. అటు మియాపూర్ నుంచి ఇటు వనస్థలిపురం వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యాప్తంగా మరికొన్ని గంటలపాటు వర్షం కురుస్తుందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం, నైరుతి రుతుపవనాల వ్యాప్తితో మరో రెండు, మూడు రోజులు తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వర్ష సూచన ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు. సిద్దిపేట, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఈ జిల్లాలతో పాటు మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురవనుంది.

# ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నికల

**న్యూఢిల్లీ:** ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయిం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసుకోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది. అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

# అక్బరీ' ఇంట ఎమ్మెల్యేల పంట

## రాందేవ్ ఆసుపత్రికి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్ఫార్మెన్స్ అవార్డు...

**కూకట్ పల్లి ,జూన్ 5 (మన సాక్షి ):**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లిలోని రాందేవ్ ఆసుపత్రికి ఎక్సలెంట్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్ఫార్మెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు (పర్యావరణ పవన్) వారు రాందేవ్ ఆస్పత్రి నిర్వహకులకు అందచేశారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాందేవ్ ఆసుపత్రికి బెస్ట్ హాస్పిటల్ అవార్డు చేసిన విషయం తెలిసింది. కాగా ఈ అవార్డును ఆసుపత్రి ఆయాలు వార్డ్ బాయ్ లకు అంకితం చేస్తున్నట్లు ఆస్పత్రికి నిర్వాహకులు విక్రమ్ దేవ్,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి అపర్ణ రాహుల్ తెలియజేశారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాందేవ్ ఆసుపత్రికి అవార్డు రావడం పట్ల సీఈవో డాక్టర్ యోబు ఆనందం వ్యక్తం చేశారు.

## వరుసగా ఒకే కుటుంబంలో వేర్వేరు పార్టీల నుంచి అవకాశం

**మదనపల్లె టౌన్, జూన్ 5, మన సాక్షి :**



ఒక కుటుంబంలో అన్నదమ్ములిద్దరికీ ఎమ్మెల్యే పదవులు. అదీ ఒకరి వెనుక మరి ఒకరికి వరుసగా వేర్వేరు పార్టీల తరపున అవకాశం లభించడం అరుదు. అలాంటి ఘటన అన్నమయ్యజిల్లా మదనపల్లె నియోజకవర్గంలో అక్బర్ బాషా ఇంటిలో జరిగింది. ఆ కుటుంబం నుంచి ఎన్నికల బరిలో దిగితే చాలు... తప్పక పదవి వారికే వస్తుందన్న నమ్మకం తాజాగా జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో రుజువైంది. మదనపల్లె పట్టణంలో మైనారిటీ వర్గంలో పెద్ద కుటుంబంగా పేరొందిన అక్బర్‌బాషాకు నలుగురు కుమారులు. జహంగీర్, షాజహాన్, నవాజ్‌బాషా, షంషీర్. వీరందరూ ట్రాన్స్‌పోర్ట్ రంగానికి చెందిన వారే. వీరిలో రెండోకుమారుడు షాజహాన్‌బాషా 2009లో కాంగ్రెస్‌పార్టీ తరపున, మూడో6 కుమారుడు నవాజ్‌బాషా 2019లో వైఎస్సార్ సీపీలో ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. తిరిగి 2024లో షాజహాన్‌బాషా టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి మరోసారి పదవిని దక్కించుకున్నారు. ఇద్దరు అన్నదమ్ములకు పదవులు రావడం వెనుక అదృష్టాన్ని పరిశీలిస్తే.... ఎన్నికల సమయంలో అనూహ్యంగా తెరపైకి రావడం, హేమాహేమీలను కాదని టికెట్ దక్కించుకోవడం, ప్రజలందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం సునాయాసంగా జరుగుతోంది. 2004 ఎన్నికల్లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి విపరీతమైన పోటీ ఏర్పడింది. ఎవరూ ఊహించని విధంగా, అనూహ్యంగా పట్టణానికి చెందిన అక్బర్ బాషా కుమారుడు షాజహాన్ బాషా పేరు తెరపైకి రావడం, కొన్ని కారణాలతో పోటీచేసేందుకు వీలు కాకపోవడం, తిరిగి 2009లో వైఎస్సార్ హయాంలో సీటు దక్కించుకోవడం, ప్రజలందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికవడం జరిగింది. సరిగ్గా పదేళ్ల తర్వాత అదే కుటుంబంలోని మూడో కుమారుడు నవాజ్‌బాషాకు వైఎస్సార్ సీపీ నుంచి మదనపల్లె నియోజకవర్గానికి సామాజిక సమీకరణాలలో భాగంగా అనూహ్యంగా మైనారిటీ కోటాలో ఎమ్మెల్యే టికెట్ దక్కింది. నియోజకవర్గ చరిత్రలోనే ఇప్పటివరకు మరే అభ్యర్థికి రానివిధంగా 29, 648 ఓట్ల మెజారిటీతో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఐదేళ్లు పాలన సాగించారు. ఈ క్రమంలో రెండోకుమారుడు షాజహాన్‌బాషా దశాబ్దాలుగా నమ్ముకున్న కాంగ్రెస్‌పార్టీని విడిచిపెట్టి, ఎన్నికలకు సరిగ్గా 11 నెలల ముందు నారాలోకేష్ పాదయాత్ర సమయంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో కాకలు తీరిన సీనియర్లు, పార్టీ ఇన్‌చార్జ్‌లను కాదని, కేవలం పార్టీలోకి చేరిన కొన్నాళ్లకే ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్నారు. టీడీపీ క్యాడర్ సహకరించకపోయినప్పటికీ, తమ కుటుంబానికి ఉన్న ఛరిష్మాతో 5,509 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో అదృష్టమంటే అక్బరీ కుటుంబానిదేనని, పోటీలోకి దిగితే పదవి దక్కడం, గెలుపొందిన పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉండటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా.. తండ్రి కాలం నుంచి దాతృత్వానికి వీరి కుటుంబం చిరునామాగా ఉండటం, విద్య, వివాహాలకు గుప్తంగా దానాలు చేసినందునే అల్లాహ్ ఆ ఇంట ఎమ్మెల్యే పదవులు పండిస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది.

## మల్కాజిగిరి ఎంపీ ఈటలకి అభినందనల వెల్లువ

**కూకట్పల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లి అభినందనలు**

**కూకట్ పల్లి , జూన్ 5 (మన సాక్షి ):**



లోక్ సభ ఫలితాల్లో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ మల్కాజిగిరి ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటల రాజేందర్ ని కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. శామీర్ పేట్ లోని ఈటల రాజేందర్ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఇతర బిజెపి నాయకులతో కలిసి పార్లమెంటు సభ్యులు రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనని శాలువతో సత్కరించారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో భారీ మెజార్టీ సాధించడం అభినందనీయం అన్నారు. గత రెండు నెలలుగా ఈటల రాజేందర్ విజయానికై శ్రమించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలుచుకుంటే పార్లమెంట్ ఎన్నికలో కూకట్ పల్లి నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ శాతం పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకా కుటుంబం పెద్దపల్లి ని ఎప్పటికీ మరువదు

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి జిల్లా ధర్మారం జూన్ 5 మనస్సాక్షి ప్రతినిధి**

యువజన కాంగ్రెస్ నాయకుడు మాల మహానాడు యువజన జాతీయ ప్రధాన కార్యదర్శి .మగ్గిడి దీపక్ .గారి ఆధ్వర్యంలో భారీ మెజార్టీతో గెలిచిన. పెద్ద పెల్లి పార్లమెంట్. ఎంపీ శ్రీ గడ్డం వంశి కృష్ణ గారిని. వారి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ పెద్ద పల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు మా మీద నమ్మకంతో .భారీ మెజారిటీతో నన్ను గెలిపించినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు .10 సంవత్సరాల పాటు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనతో. ప్రజలు ఇబ్బందులు పడ్డారని వారి పాలన మీద వ్యతిరేకత విధానాలు అమలు కాని హామీలు ఇచ్చి బిజెపి టిఆర్ఎస్ ఒకటే అని ప్రజలందరూ గమనించి .ఓట్లతో వారికి బుద్ధి చెప్పడం జరిగింది. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఉద్యోగ ఉపాధి కల్పన దిశగా యువతకే అవకాశాలకోసం ప్రయత్నిస్తానని. అన్నారు తెలంగాణలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల కంటే పెద్దపల్లి పార్లమెంటును అగ్రగామిగా చేస్తానని వారు చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం మధు. భీమ్ సందేశ్. శివ ప్రసాద్ తదితరులు ఉన్నారు

## గ్రామాల్లో బడిబాట నిర్వహించాలి

### ఎంపీడీవో వెంకయ్య గౌడ్

**శంకర్‌పల్లి: జూన్ 05: (మన సాక్షి):**



మండలంలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ వివో, హెడ్ మాస్టర్, స్పెషల్ ఆఫీసర్ ఏఏపిసి, పిఎస్ కమిటీలతో బడిబాట కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. బడి బయట పిల్లల్ని, బాల కార్మికులను, అంగన్వాడి పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. ప్రతి గ్రామంలో విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. ఏఏపీసి పనులను పూర్తి చేసి పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మోకిల సీఐ వీరబాబు గౌడ్, శంకర్‌పల్లి క్రైమ్ ఎస్సై సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్, హాస్టల్ సూపర్వైజర్స్, ఏపిఎం పాల్గొన్నారు.



## మల్కాజిగిరి నూతన ఎంపీని కలిసిన కార్పొరేటర్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 5 మనసాక్షి**

మల్కాజిగిరి పార్లిమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని బుధవారం వారిని వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. ముచ్చటగా మూడోసారి మోదీ నాయకత్వానికి పట్టం కట్టిన దేశ ప్రజలకునా ప్రత్యేక ధన్యవాదాలు. ఈసారి ఫలితాలను బట్టి తెలంగాణలో తర్వాత బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రభు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ల పంపిణీ

**పెద్దపల్లి జిల్లా ధర్మారం జూన్ 5 మన సాక్షి ప్రతినిధి**



ఈరోజు ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధర్మారం మండలం కార్యకర్తలను శుభాకాంక్షలు తెలిపారు పెద్ద పల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు అడ్లురి లక్ష్మణ్ కుమార్ కార్యకర్తలను అభినందించారు ఈరోజు పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తను న్యాయం చేస్తామని ఏదైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే పార్టీలో చర్చించి సమస్య పరిష్కరించుకోవాలని అదేవిధంగా కాక పౌండేషన్ సభ్యులు కాడే సూర్యనారాయణకు స్వీట్ తినిపించి సంబరాలు చేసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గదిరెడ్డి తిరుపతిరెడ్డి దేవి జనార్ధన్ పాలకుర్తి రాజేశం గౌడ్ రూప్లా నాయక్ దేవేందర్ రెడ్డి కొత్త నరసింహులు వైస్ ఎంపీపీ మేడవేణి తిరుపతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## గుర్తుతెలియని మహిమ మృతి

**చివ్వెంల, జూన్ 05,మన సాక్షి:**



రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చివ్వెంల మండలం ఐలాపురం శివారులో చోటుచేసుకుంది. చివ్వెంల ఎస్సై బి వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సుమారు వయస్సు 45 - 50 వయస్సు గల మహిళ గత కొంతకాలంగా ఐలాపురం స్టేజి సమీపంలో బిక్షాటన చేస్తుండేది. మంగళవారం రాత్రి 11:30 సమయంలో గుర్తు తెలియని వాహనము ఢీ కొట్టి వెళ్లిపోగా బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి ఎత్తు సుమారు ఐదు అడుగులు, చామన చాయ రంగు లో కాషాయం రంగు చీర పై తెలుపు రంగు ఫుల్ డిజైన్, గ్రీన్ కలర్ జాకెట్, పింక్ కలర్ లంగా ధరించి ఉన్నదని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు చివ్వెంల ఎస్.ఐ సెల్ నెంబర్ కు 8712686031 సమాచారం ఇవ్వాలని సూచించారు.

## రఘునందన్ రావును కలిసిన బీజేపీ నాయకులు

**గజ్వేల్,జూన్05,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ మెదక్ ఏంపి అభ్యర్థి రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సీనియర్ నాయకులు పల్లె రమేష్ యాదవ్,కాలకల్ సర్పంచ్ నత్తి మల్లేష్,మండల ఉపాధ్యక్షులు కనకయ్య, యువర్ మోర్చా మండల అధ్యక్షుడు కిట్టు యాదవ్, బూత్ అధ్యక్షుడు ఆనంద్, ప్రవీణ్ కుమార్,శ్రీనివాస్, ములుగు మండల బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ మధు,నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## రావి ఆకుపై ఒదిగిన పర్యావరణ చిత్రాలు

**కంగ్టి, జూన్ 05, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని నారాయణఖేడ్‌కు చెందిన పత్ర చిత్రకారుడు గుండు శివ కుమార్ రావి ఆకులపై పర్యావరణం చిత్రాలను మలిచి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించి.. ఈ మేరకు చెట్లను పెంచాలన్నారు. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు ఆకుపై పర్యావరణం చిత్రాలను ఆవిష్కరించినట్లు స్పష్టం చేశారు.

## విర్రవీగిన జగన్ కు బుద్ధి చెప్పారు

**- జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్**



**మదనపల్లి,జూన్ 5, మన సాక్షి :**

అంగళ్ళు తెలుగు దేశంపార్టీ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ ప్రజల నుద్దేశించి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో తెలుగు దేశం పార్టీ అఖండ మెజారిటీ సాధించిన సందర్భంగా టీడీపి ని ఆదరించిన ప్రజలకు, ప్రభుత్వోద్యోగస్తులకుఆయన కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అక్రమాలకు ప్రజలు సరైన బుద్ధి చెప్పారని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం ఒక చంద్రబాబు నాయుడువల్లనే సాధ్యమని ప్రజలు గుర్తించారని అన్నారు. ప్రజల నమ్మకానికి అనుగుణం గా పరిపాలన ఉంటుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెట్టు ఉపసర్పంచ్ బొగ్గు భాస్కర్,రాజంపేట బీసీ సెల్ అధికార ప్రతినిధి సదాశివ,శాలివాహన అధ్యక్షులు సూరి,మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి శేకర్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు జీవరత్నం,డి ఆర్ వెంకటరమణ రెడ్డి,వెంకట్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,శంకర్ రెడ్డి,మధుకర్ రెడ్డి,అలంవల్లి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు

### - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి

**దేవరకొండ,జూన్ 05,మనసాక్షి:**



యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో పురస్కరించుకొని దేవరకొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి సదస్సులో పాల్గొన్న రైతులకు అవగాహన కల్పించారు. అచ్చమ్మ కుట్ట తండా గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రైతులతో మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో జలకాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నా రు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అం దరిపై ఉందన్నారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ నిషేధం పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి పెంచాలని కోరారు. పర్యావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని అన్నారు. భూగోళం వేడెక్కుతుందని, సమయానుకూలంగా వర్షాలు పడటం లేదని అన్నారు. చెట్లను విరివిగా నాటుకోవాలని, పచ్చదనం పెంచాలని అన్నారు. యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ ఖాజా ఖైరాత్ అలీ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు విడబ్ల్యూడీసీ చైర్మన్ ఆలియా, ఎన్ కొట్య , ప్రోగ్రాం మేనేజర్ రాజు, శంకర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ ఆటోకు 5వ వార్షికోత్సవం

**రాజేంద్రనగర్ జూన్ 5, మనసాక్షి :**



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ 10వ డివిజన్ పరిధిలో చెత్తను సేకరించే ఆటోకు బుధవారం ఐదవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఆటో నడుపుతున్న డ్రైవర్ తో పాటు సిబ్బంది జవాన్ అందరూ కలిసి ఆటోను శుభ్రపరిచి అందంగా అలంకరించారు. కట్ట మైసమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆటోలో డ్రైవర్ యుగేందర్ కు అందజేశారు నాటినుండి యుగంధర్ ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆటోకు వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు జీవనాధారమైన ఆటోకు ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్పొరేషన్ కమీషనర్ మేనేజర్ తో పాటు కార్పొరేటర్లు లంకల నిఖిల సంగారెడ్డి ప్రశాంత్ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జవాన్ జగన్ సిబ్బంది శీను స్వామి భాగ్యమ్మ మల్లమ్మ సబితమ్మ హేమలత తదితరులు పాల్గొన్నారు

# ఊట్కూరులో విజయోత్సవ ర్యాలీ

**శాలిగౌరారం,జూన్ 05,మన సాక్షి:**



శాలిగౌరారం మండలం ఉట్కూర్ గ్రామంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి గా చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంతో గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర లింగయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి రంగులు చళ్ళు కుంటూ డి జె తో నృత్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాకాల సతీష్,సీనియర్ నాయకులు రంగు బిక్షం,శీలం శంకర్, ఉపసర్పంచ్ కప్పల శ్రీధర్,రంగు రాములు, రంగు వీరయ్య,దేవనబోయిన సైదులు,రావుల శ్రీను,పగిడి రామ లింగయ్య,బొడ్డు బయన్న,కప్పల సత్యనారాయణ,మొదాల రమేష్,నిదుర వీరయ్య,ఎన్ ఎస్ యు ఐ మండల ఉపాధ్యక్షుడు కట్లకంట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కుర్ర కరుణాకర్ రంగు గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ వైద్యుల పై దాడులను అరికట్టాలి

## - చట్ట బద్దత కలిపించాలి



**శాలిగౌరారం,జూన్ 05, మన సాక్షి:**

ఏళ్ల తరబడి రాత్రినక పగలనక గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నామని,తమపై దాడులను చేయడాన్ని అరికట్టాలని జిల్లా సీనియర్ గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం ఆందోళన వ్యక్తం చేశారు. శాలిగౌరారం లో మండల గ్రామీణ వైద్యుల సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పరాంకుశం మాట్లాడుతూ ఐఎంఎ డాక్టర్ల దగ్గర ఐదు ఆరు సంవత్సరాలు శిక్షణ తీసుకొని మారుమూల గ్రామంలో వైద్య సౌకర్యం లేని గ్రామంలో డబ్బులు ఇచ్చినా ఇవ్వకున్నా వారికి ప్రథమ చికిత్సలు అందిస్తూ అవసర అయినప్పుడు ఐఎంఎ డాక్టర్ల వద్దకు పంపిస్తూ అనారోగ్యంభారీ నుండి కాపాడు తున్నామన్నారు.గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నందుకు గ్రామ ప్రజలు మమ్మల్ని డాక్టర్లుగా పిలవ బడుతున్నాము కానీ మేము డాక్టర్లము కాము గ్రామీణ వైద్య సేవకుల%శీ% మాత్రమమే అన్నారు. ఐఎంఎ డాక్టర్లు మాకు గురువులని మేము వారి శిష్యులం అన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు గ్రామీణ వైద్యుల పై దాడులు నిలిపివేయాలని, ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు చట్ట బద్దత కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గౌరవాధ్యక్షులు దునక వెంకన్న, బండారు ధనుంజయ, మండల అధ్యక్షులు మాదు వెంకన్న, మహేష్, సి హెచ్ అశోక్, నర్సింహాచారి, శీలం శంకర్, వెంకట నర్శయ్య,దామెర్ల శ్రీనివాస్ దొనకొండ అంజి తదితరులు పాల్గొన్నారు.

# రింగు రాంబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపుకు కృషి

**అర్వపల్లి,జూన్ 05,మన సాక్షి:**



తెలంగాణ స్టూడెంట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మా యువ శక్తి సంఘం సభ్యులు అందరం కూడా కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు పనిచేసినట్లు అధ్యక్షుడు రింగు రాంబాబు, ఉపాధ్యక్షుడు దేవరకొండ మస్తాన్ (జానయ్య) అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , యువకులు, విద్యార్థుల, సమస్యలపై, అనునిత్యం పోరాటం చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు మేము పనిచేసినట్లు తెలిపారు. ఇప్పటినుండి కూడా విద్యార్థులకు నిరుద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు రింగు రాంబాబు, ఉపాధ్యక్షుడు దేవరకొండ మస్తాన్, సైదులు (చంటి )కాసర్ల పాడు, ప్రశాంత్ అంబర్పేట, కిరణ్, చల్ల నరసింహ, ఉపేందర్, పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆశీస్సులతోనే కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు



**అర్వపల్లి,జూన్ 05,మన సాక్షి:**

భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా రికార్డ్ స్థాయిలో మెజార్టీ ఓట్లతో గెలుపొందిన చామల కిరణ్ కుమార్ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ఉన్నట్లు జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి, రేఖ ఫౌండేషన్ చైర్మన్ బోయలపల్లి రేఖ అన్నారు. బుధవారం గ్రామంలోని ముత్యాలమ్మ దేవాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే మందుల సామెల్, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చా మల కిరణ్ కుమార్ రెడ్డి, దేవాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసి మొక్కిన ముక్కు విజయవంతం కావడంతో ఈరోజు ముక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి బి ఫారం తీసుకున్న మొదటిరోజు తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి మండలం అడిగేముల గ్రామంలో ముత్యాలమ్మ దేవస్థానంలో మొదటి రోజు ప్రార్థన చేసి విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. మంత్రి సమక్షంలో గెలిచిన తర్వాత మొట్టమొదటిగా ఈ గ్రామాన్ని సందర్శిస్తానని రేఖ ఫౌండేషన్ చైర్పర్సన్ బోయినపల్లి రేఖకు బహిరంగ సభ సాక్షిగా మాట ఇచ్చినట్లుతెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి విజయం తర్వాత బోయినపల్లి రేఖ ముత్యాలమ్మ గుడికి ముక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ఎడ్ల సైదులు,,ఉప్పలయ్య, అంజయ్య, రవి, పాల్గొన్నారు.

# వివిధ కేసులలో పట్టు బడ్డ వాహనాల వేలం పాట

**ఎక్సైజ్ సీఐ బాధ్యానాద్ చాహన్**

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి, జూన్ 05 మనసాక్షి:**




ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల్లో పట్టు బడ్డ వివిధ కేసుల్లో వాహనాల వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగును.ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే వాహనాల వేలం పాటలో ఆసక్తి గల వారు పాల్గొనాలని ఎక్సైజ్ సీఐ బాధ్యానాద్ చాహన్ పేర్కొన్నారు.

# గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేపట్టండి





## పరీక్ష పకడ్బందిగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట,జూన్ 05,మన సాక్షి:**

జిల్లాలో జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పారదర్శకంగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ -1 పరీక్షా నిర్వహణ పై చీఫ్ సూపరింటిడెంట్లు , రూట్ అధికారులు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్కాడ్స్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ,అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9వ తేదీ న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9725 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్, టాబ్స్ , పెన్ డ్రైవ్ లు, పౌచ్ లు, రైటింగ్ ప్యాడ్స్ కాలిక్యులేటర్లు అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని సూచించారు.అలాగే ముక్యంగా మహిళలు ఆభరణాలు అలాగే మెహంది వలన పరీక్ష హాల్ లో బయో మెట్రిక్ క్యాప్చర్ చేయడం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. పరీక్ష రోజున విధుల్లో ఉన్న అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని, పరీక్షా సమయంలో చిన్న తప్పు జరిగిన కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బంది ఉదయం 8 గంటలకల్లా పరీక్ష కేంద్రం వద్దకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాల్ చేపట్టాలని, అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్
అధికారులకు సూచించారు.అదే విదంగా ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో కూడా పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు ఎస్పీ నాగేశ్వర రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులను విధులు నిర్వహిస్తారని అలాగే అన్ని కేంద్రాలలో గస్తీ నిర్వహిస్తామని , ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి సి.ఈ. ఓ వివి. అప్పారావు, డి.ఈ. ఓ అశోక్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్.కో ఆర్డినేటర్ డా" వెంకటేశమ్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు

## - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**చింతపల్లి,జూన్ 05,మన సాక్షి:**



నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి పనిచేసి దేవరకొండ నియోజకవర్గం నుండి 59000 వేల అఖండ మెజార్టీ అందించామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాపాల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలు ఎంపీ ఎన్నికతో తేల్చేశారని వారు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి 5,59,905 మెజార్టీతో సమీప ప్రత్యర్థులు బిజెపి, బి ఆర్ ఎస్, ను మట్టి కరిపించి దేశంలోనే అఖండ విజయం సాధించారన్నారు. దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రఘువీరారెడ్డి విజయానికి ఎంతో కష్టపడి పని చేశారన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులకు వివిధ హోదాల ముఖ్య నాయకులకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నా రు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు ఒక్కటేనని అందు కు ఈ ఎన్నిక లే నిదర్శనం అని బి ఆర్ ఎస్, బిజెపికి అంతర్గతంగా మద్దతు ఇచ్చిందని విమర్శించారు. తెలంగాణలో ఆ పార్టీకి భవిష్యత్తు లేదని మరొకసారి నీ రూపితమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం హామీల అన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలుపరిచి అభివృద్ధి చేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు జాల నరసింహారెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎం ఎ సిరాజ్ ఖాన్, వడిత్య దేవేందర్ నాయక్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పున్న వెంకటేశ్వర్లు, కొర్ర రామ్ సింగ్ నాయక్, విజయేందర్ రెడ్డి, పొన్నబోయిన సైదులు, జూలూరు విజయలక్ష్మి, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎరుకల వెంకటయ్య గౌడ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి, దొంతం సంజీవరెడ్డి, కాయితి జితేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, దొంతం వెంకట నరసింహారెడ్డి, గడ్డం పురుషోత్తం రెడ్డి మాస భాస్కర్, ఆంగిరేకుల గోవర్ధన్, ఉప్పు శ్రీశైలం, రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, గుండ్లపల్లి నరసింహారెడ్డి, ఎస్ శత్రజ్ఞు రాజు, వి. శక్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జైవీర్ రెడ్డి గెలుపు పట్ల లీగల్ సేల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

**సూర్యాపేట,జూన్ 05,మన సాక్షి:**



తెలుగు రాష్ట్రాలలోనే అత్యధిక మెజారిటీతో లోక్ సభ సభ్యునిగా విజయం సాధించిన నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి విజయం పట్ల బుధవారం కోర్టు సమీపంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి లీగల్ సెల్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయస్థాయిలో కూడా మెరుగైన ఆదిక్యాన్ని నల్లగొండ పార్లమెంటు సభ్యుడు సాధించడం తెలుగు రాష్ట్రాలకే గర్వకారణం అన్నారు. కొందురు రఘువీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కోసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శీనేపల్లి సోమేశ్వర్, ఎండి షఫీ ఉల్లా, గుంటూరు మధు, మారపాక వెంకన్న, ఎండి ఫరీదుద్దీన్,దోరేపల్లి రమేష్, కొక రంజిత్, మంగు నాయక్, రవి నాయక్, పూల్ సింగ్, కుమారస్వామి, ప్రతాప్, కట్ట సుధాకర్, పల్లా పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పర్యావరణ దినోత్సవం

## - మొక్కలు నాటిన న్యాయమూర్తులు

**సూర్యాపేట,జూన్ 05,మన సాక్షి:**




సూర్యాపేట జిల్లా కోర్టులో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎన్విరాన్మెంట్ అవేర్నెస్ ప్రోగ్రాము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మారంపూడి శ్యాం శ్రీ, లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ పి శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సురేష్, అదనపు ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ జె.ప్రశాంతి లు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తే వాతావరణ సమతుల్యత జరిగి ....ప్రాణకోటి ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.వృక్షో రక్షితి రక్షితః అనే సిద్ధాంతం ప్రకారం... మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడాలని సూచించారు.అనంతరం కోర్టుల విశ్రాంత భవన ప్రాంగణంలో జడ్జిలు , బార్ సోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు , సీనియర్ న్యాయవాదులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి దపుకు మల్లయ్య, జె. చంద్ర మౌళి, జిల్లా కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కొంపెల్లి లింగయ్య యాదవ్, నాతి సవేందర్, కాకి రామ్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్య నారాయణ పిళ్ళయ్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు జె. శశిధర్, గొండ్రాల అశోక్, మారపాక వెంకన్న, భాగాల నరసింహ, గాదే రమాదేవి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ బట్టిపల్లి ప్రవీణ్, పెండెం వాణి, ప్రియదర్శిని,లీగల్ సర్వీస్ అథారిటీ సూపరింటెండెంట్ కే పద్మజ, సిబ్బంది భాషా నాయక్, ముని, రాధా, రాంబాబు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**అర్వపల్లి,జూన్ 05,మన సాక్షి:**



ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే రైతు నకిలీ విత్తనాలతో మోసపోయి కష్టాలు పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ అన్నారు. నకిలీ పత్తి గింజలు అమ్ముతున్న కొంతమందిపై వచ్చిన ఫిర్యాదుతో ముఠా సభ్యులను అరెస్టు చేసి విచారించినట్లు తెలిపారు. మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన పేర్ల వెంకన్న, పేర్ల బుచ్చయ్య, కంకర బోయిన ప్రసాద్, దగ్గర నకిలీ పత్తి విత్తనాలను, రైతులకు అమ్మే ప్రయత్నం చే సినట్లుతెలిపారు, నకిలీ విత్తనాలను అమ్మిన నిల్వచేసిన, చేసినా, సరఫరా చేసిన, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు, డి.ఎస్.పి, నాగారం సిఐ, అర్వపల్లి ఎస్ఐ ఎస్.కె యాకూబ్ పాల్గొన్నారు.

# ప్రకృతితో జీవనం మానవాళికి మనుగడ

ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జిబికే రావు



**శంకర్‌పల్లి: జూన్ 05: (మన సాక్షి):**

ప్రకృతిని ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ, ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని ప్రగతి గ్రూప్ చైర్మన్ డా. జిబికే రావు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామ శివారులో గల ప్రగతి రిసార్ట్స్ లో చైర్మన్ జిబికే రావు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా చైర్మన్ పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు తన సందేశమిచ్చారు. ప్రగతి రిసార్ట్స్ లో 450 రకాల వనమూలికల, ఔషధాల మొక్కలు ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలో ప్రత్యేకమైన శీతోష్ణస్థితి పరిస్థితులు కలిగి జీవించడానికి అనువైన భూమిని జాగ్రత్తగా కాపాడుకోవడం మన విధి అని గుర్తుచేశారు. విచక్షణ మరిచి మనిషి తన అవసరాలు తీర్చుకోవడమే లక్ష్యంగా సాగిస్తున్న కార్యకలాపాలు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వృక్ష సంపదను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ యండి అజయ్ చంద్ర, డైరెక్టర్ రామకృష్ణ, ఏవిపి వేణుగోపాల్, డా. రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో బాలుడి మృతి



**శేరిలింగంపల్లి (జూన్05)మన సాక్షి**

శేరిలింగంపల్లి మియాపూర్ పోలిస్ స్టేషన్ పరిధి లోని మక్తలో ఈ రోజూ ఆరెళ్ల బాలుడిని కుక్కలు కరచి చంపిన ఘటన మియాపూర్ మక్తలోని డంపింగ్ యార్డ్ లో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ లో రోడ్డు పక్కన నివాసం ఉండే ఓ పేద కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్(6) ఆడుకోవటానికి వెల్లి నిన్న కనిపించకుండా పోయాడు ఈక్రమంలొ ఈరోజు నిర్మానుష్య ప్రాంతంలో చెత్తకుప్పల వద్ద బాలుడి మృతదేహం లభ్యమైంది కుక్కల దాడిలో బాలుడు చనిపోయినట్లు తెలుస్తోంది కేసు నమోదైంది

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గజ్వేల్ లో వాహనదారులకు అవగాహన కార్యక్రమం గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




**గజ్వేల్,జూన్05,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం వాహనదారులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని,మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని,యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని,ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని,లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం అని,మరియు రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగిన,మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి కైనా దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం చాలా కష్టమవుతుందని తెలిపారు.వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి, వాహనాలు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

# నీట్ ర్యాంకర్స్ ని అభినందించిన ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్




**మిర్యాలగూడ, జూన్ 05, మన సాక్షి:**

నీట్ ఫలితాల్లో జిల్లా లోనే అత్యధిక మార్కులు మేఘన 632, అడావత్ క్రిష్ణ 631, సమీర్ 491, అఖిల 428 , సంజన 397, సాధించిన కె ఎల్ ఎన్ విద్యార్థులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు. మంచి డాక్టర్స్ గా తయారయ్యి సమాజానికి మేలు చేయాలని అన్నారు. అలాగే ఉత్తమ మార్కులు సాధించటం ద్వారా మిర్యాలగూడ పట్టణము ను విద్య రంగంలో మొదటి స్థానంలో నిలిపినందుకు , ఎందరినో డాక్టరులు గా, ఇంజనీర్స్ గా తయారు చేస్తున్నకళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్,డైరెక్టర్స్ నరేందర్ రెడ్డి, పి ఎల్ ఎన్ రెడ్డి, హనుమంత రెడ్డి లను అభినందించి ఇంకా ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉండేలా కృషి చేయాలని కోరారు.

# 8 న మిర్యాలగూడ న్యూరో హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం..!

**మిర్యాలగూడ , జూన్ 05, మన సాక్షి :**

మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో మిర్యాలగూడ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జూన్ 7 (శుక్రవారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత విద్య శిభిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పరీక్షలకు 3800 కాగా కేవలం 599 రూపాయలకే పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సీనియర్ న్యూరో ఫిజీషియన్, నరాల మరియు వెన్నుపూస వైద్య నిపుణులు డాక్టర్ శ్యామ్ జె ఆర్ సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. దీర్ఘకాలికంగా నరాల, మెదడు, వెన్నుముక, పక్షవాతం, ఫిట్స్ సమస్యలతో బాధపడుతున్న వారు, షుగర్ వల్ల వచ్చే నరాల సమస్యలతో దీర్ఘకాలిక నొప్పులతో బాధపడుతున్న వారు, ఇంకా ఇతర సమస్యలు ఉన్నవారు కూడా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.నరాల పరీక్ష , థైరాయిడ్ పూర్తి పరీక్ష , రక్తపరీక్ష, మూత్ర పరీక్ష , షుగర్ రెండు పర్యాయాలు, పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పూర్తిస్థాయి టెస్టులకు 599 మాత్రమే చెల్లించాలని వారు కోరారు. పూర్తి వివరాలకు 85006 32333 సంప్రదించగలరు.

# సాయి సన్నిధిలో 17వ వార్షికోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

**చింతపల్లి,జూన్ 05,మన సాక్షి**



కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగు బంగారమై నల్లగొండ జిల్లాలోనే మరో శిరిడి సాయిబాబా మందిరంగా సువిశాల మైన ప్రదేశంలో విరాజిల్లుతున్న ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలో గత 17 సంవత్సరాల క్రితం బాబా మందిరాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం జూన్ మాసంలో బాబా సన్నిధిలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా జూన్ 7శుక్రవారం,జూన్ 8 శనివారం, జూన్ 9 ఆదివారం మూడు రోజులు వేలాది మంది భక్తుల నడుమ అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా పలు దైవ కార్యక్రమాలతో సాయిబాబా 17వ ( సప్తదశమ ) వార్షికోత్సవం వేడుకలను నిర్వహించేందుకు సర్వం సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఈ దేవాలయం హైదరాబాద్ – నాగార్జునసాగర్ రహదారి వెంట చింతపల్లి మండల కేంద్రంలో కొలువుదీరి ప్రతినిత్యం భక్తులకు దర్శనం ఇవ్వడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ దేవాలయం దాతల సహకారంతో, దినదినాభివృద్ధి చెందుతూ గోశాల ఏర్పాటు చేసుకొని సుమారు 200కు పైగా గోవులు స్వామి సన్నిధిలో నిత్యం సేద తీరడం ఆ దైవ కృప ఏ అన్నారు. అదేవిధంగా స్వామి సన్నిధిలో ప్రతినిత్యం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు ప్రతి సంవత్సరం ఉచిత వైద్య సేవలు కూడా చేపడుతున్నామన్నారు.ఈ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను నిర్వహించేందుకు

చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ కొడకొండ్ల శ్రీ రామ శరన్ శర్మ, ఆధ్వర్యంలో శైవాగమ ప్రతిష్టాచార్య బ్రహ్మశ్రీ శాన గొండ శివ కిరణ్ శర్మ వేద విధులు నిర్వహణలో నియమ నిష్ఠలతో శాస్త్రోక్తంగా నిర్వహించబడనున్నాయన్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా వేలాది మంది భక్తులు హాజరుకానున్న దృశ్య స్వామి సన్నిధిలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . ప్రతి ఒక్క సాయిబాబా

భక్తుడు స్వామి వారి వార్షికోత్సవాలను తిలకించి బాబా కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, తడక మల్ల శ్రీనివాస్ కుంభం పుల్లారెడ్డి ఆలయ పూజారులు వార్షికోత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రతుకు దెరువు కోసం రాష్ట్రం దాటారు



**రామసముద్రం,జూన్ 05,మన సాక్షి:**

కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా నుండి పిల్లలు పెద్దలలు బతుకుదెరవు కోసం రాష్ట్రం నుంచి మండలానికి వచ్చారు. ఇంటిలో మూలన పడ్డ సిల్వర్, ఇత్తలి,రాగి పాత్రలను కరిగించి విగ్రహాలు తయారు చేసి జీవనాన్ని పొందుతున్నారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లోని ఒక కుగ్రామం చెందిన ఇస్మాయిల్ కుటుంబీ కులు గత కొద్ది రోజులుగా చిన్న పిల్లలతో కలిసి విగ్రహాలు తయారు చేసి కడుపు నింపుకుంటున్నారు. ఇస్మాయిల్ మాట్లాడుతూ మా రాష్ట్రంలో ఉపాధి లేకపోవడం తో రాష్ట్రానికి వచ్చామన్నారు. బతుకు దెరవు కోసం చేయాలి తప్పదన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను

**నాగార్జనసాగర్,జూన్,05, మన సాక్షి :**

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీను అన్నారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ అన్నపూర్ణ,3వ వార్డు కౌన్సిలర్ ప్రత్యేక సలహాదారుడు రమావత్ మోహన్ నాయక్,మంగతా నాయక్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యంతో పర్యావరణం కలుషి తమవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాలు సీజ్ చేసి.. మరిచిపోయారు..!

## - ప్లకార్డులతో నిరసన

**మిర్యాలగూడ టౌన్, జూన్ 05, మన సాక్షి:**



మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణ మానసా కాలనీలో నాలుగు రోజుల క్రితం ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న చైతన్య స్కూల్ కు సంబంధించిన దంపుని డీఈఓ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు సీజ్ చేసి మర్చిపోయిన సంగతిని సామాజిక కార్యకర్తలు సరికొండ రుషికేశ్వర్ రాజు, చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్ రాజు, ఉప్పతల్ల మహేష్ లు మరొకసారి ప్లకార్డులతో గుర్తు చేశారు.ఆ పాఠ్యపుస్తకాలు చైతన్య స్కూల్ వారివి కాకపోతే పేద విద్యార్థులకు ఉచితంగా పంచాలని, సీజ్ చేసిన పుస్తకాలు చైతన్య స్కూల్ వారివే అని నిరూపిస్తే ఈ సంవత్సరం స్కూల్ విద్యార్థిని విద్యార్థులందరికీ ఉచితంగా విద్యని అందిస్తారా అని చైతన్య స్కూల్ యాజమాన్యానికి చాలెంజ్ చేశారు, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నటువంటి చైతన్య స్కూల్ ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.చైతన్య స్కూల్ ని సీజ్ చేసేంతవరకు ఈ ఉద్యమం ఆగదని తెలియజేశారు

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది

## - కౌన్సిలర్ మంగత నాయక్

**నాగార్జున సాగర్,జూన్,05, మన సాక్షి :**



మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని నందికొండ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ మంగత నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నందికొండ చైర్పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ, కమిస్నర్ శ్రీను ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు కీలకమన్నారు.పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, చెట్టే జీవరాశి మనుగడకు ఆధారమని, పర్యావరణ పరిరక్షణకు అందరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మొక్కలు నాటడంతో పర్యావరణ సమతుల్యం ఏర్పడి సకాలంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అప్పుడే మనిషి మనుగడ బాగుంటుందన్నారు. ఎక్కడైతే చెట్లు ఎక్కువగా ఉంటాయో అక్కడ పర్యావరణ పరిరక్షణ ఉంటుందని, మంచి గాలి, వానలు పడి నీరు పుష్కలంగా దొరుకుతుందన్నారు. మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, పర్యావరణానికి ఏ విధమైన ఉపయోగాలు కలుగుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులున్నారు.

# టిడిపి శ్రేణుల సంబరాలు

**నలగొండ ,జూన్ 05, మన సాక్షి:**



నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్లో అత్యధిక మెజార్టీ స్థానాలు గెలుపొందినందుకు హర్షం వ్యక్తం చేస్తూ నల్గొండ పట్టణ టిడిపి అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు నల్గొండ రైల్వే స్టేషన్ లో కేక్ కటింగ్ చేసి చంద్రబాబు నాయుడుకు నూతన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం అన్నదాన వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్ వియాదవ్ విచ్చేసి మాట్లాడుతూ టిడిపి రథసారధి నారా చంద్రబాబు నాయుడు జనసేన, బిజెపి కూటమి కృషితో అధికారం చేపట్టి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న జగన్ నియంత పాలనను అంతమొందిచడం జరిగింది అన్నారు. యువ నేత నారా లోకేష్ బాబు పాదయాత్రలో ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని ప్రజా యాత్రలో చేసిన వాగ్ధానాలను రాబోయే రోజుల్లో టిడిపి చేపట్టుతుందని ఆయన అన్నారు. కేంద్రంలో కూడా ఎన్డీఏ కూటమితో కలిసి తెలుగుప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తారని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు, యూవత చంద్రబాబు నాయుడు పై పెట్టుకున్న ఆశలకు బంగారు బాటలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ అధికారప్రతినిధీ కూరెళ్ల విజయ్ కుమార్ , పాలడుగు నాగరాజు, గోగుల నాగరాజు,దాడి మధు సూదన్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, కాంచనపల్లి క్రాంతికుమార్, అండెం తిరుపతయ్య, భాస్కర్, ప్రభాకర్, రవి నాయక్, అజ్మీరా పెదబాబు,అజ్మీరా ఠాగూర్,ధనవత్ శ్రీను నాయక్,లక్ష్మి, భూక్యా శారద తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.సి.సి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం




**నల్గొండ, జూన్ 05 ,మన సాక్షి:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఎన్.సి.సి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంతో పాటుగా నల్లగొండ పట్టణంలోని పౌరులకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్సిసి 31 బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అనుజ్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఒక్క పౌరుడిపై ఉన్నదని,పర్యావరణ పరిరక్షణ అనేది శతాబ్దాలుగా ప్రపంచంలోని ప్రధాన సవాళ్లలో ఒకటిగా ఉద్భవించిందని మరియు మానవులకు ఎల్లప్పుడూ ముఖ్యమైనదనీ,అడవుల పెంపకం మరియు చెట్ల పెంపకం గ్లోబల్ వార్మింగ్, నేల కోత మొదలైనవాటిని తగ్గించడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించడంలో సహాయపడతాయనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఎన్సిసి క్యాడేట్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని,ప్రకృతి, పర్యావరణం మరియు జీవావరణ శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గౌరవించడానికి మరియు గుర్తించడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని, వాతావరణంలో వచ్చే మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, ఇండస్ట్రియల్ పొల్యూషన్ వల్ల మానవాళిపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉండే అవకాశం ఉన్నదని. దీనికి తక్షణ కర్తవ్యం గా ప్రతి పౌరుడు చెట్లు నాటి ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సుబేదార్ మేజర్ ఎల్ మాధవరావు, ఎన్జీ కళాశాల ఎన్సిసి ఆఫీసర్ చిలుముల సుధాకర్, అధికారులు చంకూర్ సింగ్, నాగఫణి, సంతోష్ మరియు ఎన్సీసీ క్యాడేట్ లు పాల్గొన్నారు.

# నైతిక విజయం ఇండియా కూటమిదే

దేశంలో పడిపోయిన మోడీ గ్రాఫ్

చంద్రబాబు,నితీష్ కుమార్ లు ఇద్దరూ మోడీ బాధితులే ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలి

సిపీఎంకు ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు

విలేకరుల సమావేశంలో జూలకంటి




**మిర్యాలగూడ టౌన్, జూన్ 05, మన సాక్షి:**

దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో గతంలో బిజెపి మోడీ ప్రభుత్వానికి 303 సీట్లు ఉన్నాయని, ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందని చెప్పారు. 63 సీట్లు బిజెపి కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. రాముని పేరుతో అయోధ్యలో ఎన్నికలకు వెళితే అదే నియోజకవర్గంలో బిజెపి ఓడిపోవలసి వచ్చిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 29 స్థానాలు గతంలో కంటే బిజెపికి తగ్గిపోయాయని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటమికి ప్రజలు ఆదరించారని గతంలో కంటే ప్రస్తుతం మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు.సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం, మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలకు తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ సరిగా పనిచేయలేదని విపక్షాలు చేసిన ఫిర్యాదులపై స్పందించినట్లయితే ఇండియా కుటమికి మరిన్ని సీట్లు పెరిగేవివని తెలిపారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు చంద్రబాబు నీతిష్ కుమార్ కీలకంగా మారారని, వీరు కూడా గతంలో మోడీ బాధితులేనని అనివార్యంగా, గత్యంతరం లేక మోడీకి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్తు కాపాడేందుకు లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా కూటమికి మద్దతు ఇస్తే బాగుంటుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని బిఆర్ఎస్ ఓట్లు బిజెపి క్రాస్ అయ్యాయని దాని ఫలితంగా ఎనిమిది స్థానాలు గెలుచుకుందన్నారు. దక్షిణ భారతదేశంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి అత్యధిక మెజార్టీ లభించి అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంట్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేసిందని, డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరభిమానులతో 28,730 సాధించుకోవడం జహంగీర్ నైతికంగా విజయం సాధించినట్లు చెప్పారు. సిపిఎంకు ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, వినోద్ నాయక్,రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, ముత్యాల లక్ష్మి నారాయణ, కోటిరెడ్డి, డబ్బికార్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలి

**అర్వపల్లి,జూన్ 05,మన సాక్షి:**



వ్యవసాయ పనులకు రైతులు శ్రీకారం చుడుతున్న సందర్భంగా విత్తనాలు ఎరువులు సబ్సిడీ ధరలకు అందించాలని, ఏఐ కేమిఎస్ జిల్లా కార్యదర్శి గుడ్డు శంకర్ అన్నారు. బుధవారం రైతు సమస్యలపై సమగ్ర విధానం కోరుతూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రైతులకు గత యాసంగి సీజన్లో వడగండ్ల వానతో నష్టపోయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటికి నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు, ఇప్పటినుండి అయినా రైతులకు సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలని అన్నారు, దేశానికి రైతు వెన్నెముకని, రైతును ఇబ్బంది పెడితే రాజ్యం కనుమరుగు అయితది అన్నారు. ఈ కార్యక్రమంలో పి డియోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్ , పెద్ద లింగయ్య వడకాల బయన్న , సోమన్న, సురేష్ పాల్గొన్నారు.

# నీట్ లో మెరిసిన గిరిజన ముత్యం

## - ఆలిండియా స్థాయిలో 18వ ర్యాంక్..!

**మిర్యాలగూడ టౌన్, జూన్ 05, మన సాక్షి:**



జాతీయ స్థాయిలో మెడిసిన్ లో సీట్లు కేటాయించేందుకు నిర్వహించిన నీట్ పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబర్చి ర్యాంక్ సాధించిన బంజారా అణిముత్యం భూక్యా సిరి వెన్నెల సాయి ని తల్లిదండ్రులు,బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు అభినందించారు. మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయులు భూక్యా శ్రీనివాస్ రావు నాయక్, భూక్యా బుజ్జి దంపతుల కుమార్తె సిరి వెన్నెల సాయి ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో గిరిజన కేటగిరిలో 18వ ర్యాంక్ సాధించగా జనరల్ కేటగిరిలో 4125వ ర్యాంక్ సాధించి మిర్యాలగూడకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య రంగంలో రాణించి, ప్రజలకు నిత్యం వైద్యం అవసరమయ్యే కోర్స్ పూర్తి చేసి పేద,మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తానని చెప్పారు.ప్రతిభ కనబర్చిన సిరి వెన్నెల సాయిని,వారి తల్లితండ్రులు స్వీట్లు తినిపించి అభినందించగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ సైతం కలిసి అభినందించారు. భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో చేరి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

# అగిన పీర్జాదిగూడ అవిశ్వాసం

" క్రిమినల్ కేసే అడ్డంకా"...?

మళ్ళీ తేది వచ్చేది ఎప్పుడో

పదిహేను రోజులుగా బ్యాంకాక్ లో మేయర్ శిబిరం

దించే ప్రయత్నంలో వ్యతిరేక వర్గం

**మేడిపల్లి, జూన్. 05 (మన సాక్షి):-**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గమే పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆగింది. పూర్తి వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఆయన వర్గీయులు బుధవారం నాడు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిలిచిపోయింది.

**అవిశ్వాసానికి క్రిమినల్ కేసే అడ్డంకా?**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పై ఆయన వర్గీయులు బుధవారం నాడు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. కానీ అనూహ్యంగా మేయర్ పై కార్పొరేటర్లు పెట్టిన చీటింగ్ కేసు నమోదు కావడంతో సీరియస్ గా తీసుకున్న న్యాయస్థానం కేసు పుర్వపరాలు తెలిసే వరకు అవిశ్వాసం పట్టోద్దని న్యాయ స్థానం సూచించింది.

**అసలేం జరిగింది....**

పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు గాను 14 మంది కార్పొరేటర్లు 06 మే రోజున మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు నోటీస్ అందించారు. అయితే రెండు రోజుల అనంతరం కార్పొరేషన్ అభివృద్ధి కోసం సంతకాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వాడుకున్నారని ఆరోపిస్తూ మే 7 న నాలుగురు కార్పొఅయ్యాయి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వ్రాతపూర్వకంగా లేఖ అందచేశారు. కానీ కలెక్టర్ సదరు లేఖను పరిగణలోకి తీసుకోలేదు దీంతో కార్పొరేటర్లు న్యాయ స్థానాన్ని ఆశ్రయించి కలెక్టర్ కు సదరు సంతకాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు.అదే సమయంలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారని కార్పొరేటర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై ఐపీసీ 420 కేసు నమోదు చేశారు.కేసు నమోదు మేరకు సదరు కేసు పూర్వపారాలు తేలే వరకు ఏలాంటి అవిశ్వాసం పెట్టవద్దని మేడ్చల్ కలెక్టర్ నుండి అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి అందుకే బుధవారం నాడు జరగాల్సిన అవిశ్వాసం నిలిచిపోయింది.

**మేయర్ అక్రమాలపై విచారణ జరపాలి..**
**అమర్ సింగ్, కార్పొరేటర్.**

పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



అధికారాన్ని అడ్డుపెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడ్డారని కార్పొరేటర్ అమర్ సింగ్ అన్నారు. కేవలం తన అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయానే ఆందోళనరో మేయర్ అనేక అక్రమ పద్దతులకు పాల్పడుతున్నరని అందులో భాగంగానే కార్పొరేటర్లను నాయనో భయానో మచ్చిక చేసుకుని టూర్ ల పేరితొఇ కాలయాపన చేస్తున్నారని మేయర్ గా జక్క వెంకట్ రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకుని చేసిన అక్రమాలపై త్వరలోనే విచారణ జరుగుతుందనే అశభావం వ్యక్తం చేశారు.

**నిబంధనలకు విరుద్ధంగా అవిశ్వాసం ఆపేశారు...**
**మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

సభ్యులందరూ తమ అభీష్టం మేరకే అవిశ్వాసం తీర్మానం నోటీస్ పై సంతకాలు చేశారని కానీ కావాలనే కొందరు సభ్యులను భయభ్రాంతులకు గురి చేసి తనపై తప్పుడు సంతకాలు చేశారని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. కలెక్టర్ తనకు లేని అధికారాలను ఉపయోగించి అవిశ్వాస తీర్మానం లేకుండా చేశారని. అదే సమయంలో తప్పుడు కేసులు నమోదు చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చెయ్యాలని చూస్తున్నారని వాపోయారు.పీర్జాదిగూడ లో జరుగుతున్న అన్ని రకాల పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే మాకు న్యాయం జరుగుతుందనే ఆశిస్తున్నామని అన్నారు.

# గ్రీన్ చాంపియన్ అవార్డు దక్కించుకున్న నారాయణపేట

**నారాయణపేట టౌన్, జూన్ 05 మనసాక్షి :-**




పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశు భ్రత లక్ష్యంగా పేట పురపాలక సంఘం చేపట్టిన పొడి వనరుల సేకరణ కేంద్రం నిర్వహణ సత్ఫలితాలు సాధించినందున పొడి వనరుల కేంద్రం నిర్వహణ సత్ఫలితాలు సాధించినందున పొడి వనరుల కేంద్రం పనితీరు నకు నారాయణపేట పురపాలక సంఘమునకు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గ్రీన్ చాంపియన్ అవార్డు వరించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు బుధవారం హైదరాబాద్లో జరిగిన అవార్డు పంపిణీ కార్యక్రమంలో పేట మున్సిపల్ కమిషనర్ సునీత, ఇంజనీర్ మహేష్ లకు తెలంగాణ ప్రభుత్వం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు అవార్డు అందజేశారు.

# పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నాచారం,జూన్05,మన సాక్షి:**

పర్యావరణ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏబీవీపీ హైదరాబాద్ ప్రముఖ డాక్టర్ రామకృష్ణ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎబీవిపి గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ్ డా. రామకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షించుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపిన అది జీవరాశి మనుగడకే పెనుముప్పుగా పరిణమించే ప్రమాదం అన్నారు. గాలి, నీరు, నేల, ఆకాశం, వృక్ష సంపదలతో పాటు సమస్త జీవరాశులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. ప్రకృతి కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో కరోనా మనకు ప్రత్యక్షంగా చూపించిందన్నారు. అభివృద్ధి పేరిట మానవుడు విచక్షణారహితంగా అటవి సంపదను ధ్వంసం చేసి వర్షాభావ దుర్భర పరిస్థితిలను సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు. జీవవైవిద్యాన్ని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో అడవులు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. వృక్షో రక్షతి రక్షితః" అనే సూక్తి అటవీ సంరక్షణకు మార్గదర్శకం కావాలి అని తెలిపారు. ఏస్ఎఫ్డి స్టేట్ కో-కన్వీనర్ కోటి మాట్లాడుతూ అడవుల శాతం తగ్గిపోయి పట్టణీకరణ, నాగరికరణలు పెరుగుతుండడం వలన వాతావరణంలో విపరీతమైన మార్పులు వస్తున్నాయన్నారు. 60 శాతం వేడిమికి నగరీకరణ కారణమని చెప్పవచ్చున్నారు. జనాభా పెరుగుదలతో పాటు చెట్లు నరికి వేయడం, పచ్చదనాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం వలన భూతాపం విపరీతంగా పెరిగుతుందన్నారు భూతాపం పెరగడమనేది యావత్ ప్రపంచానికి అతిపెద్ద ప్రమాద హెచ్చరిక అని పేర్కొన్నారు. వడదెబ్బకు ఒక్క ఈ మే నెలలోనే దేశవ్యాప్తంగా సుమారు 80 మందికి పైగా మృతి చెందారనీ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు శ్రీహరి, జీవన్, శ్రీధర్, శంకర్, ఓయూ నాయకులు రవి, నరేష్, వెంకటేష్, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి గేదె మృతి

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**నేలకొండపల్లి, జూన్ 5 మన సాక్షి:**



పశువుల మేతకు వెళ్లిన పాడి గేదె విద్యుత్ తీగలు తగిలి మృత్యువాత పడింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారాం గ్రామానికి అంకిరాల బ్రహ్మం అనే రైతు కు చెందిన పాడి గేదె బుధవారం పశువుల మేతకు వెళ్లింది. గ్రామ శివారులో పొలాల మధ్య విద్యుత్ తీగలు తెగి పడిన విషయం తెలియక తొలుత ఒక గేదె ముందుకు వెళ్లటంతో విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కొద్ది దూరంలోనే మరి కొన్ని గేదెలు, పలువురు రైతులు ఉన్నారు. విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన విషయం ను గ్రహించి దూరంగా వెళ్లారు. లేకుంటే పెను ప్రమాదం జరిగేదని రైతులు వాపోయారు. తృటిలో పెను ప్రమాదం నుంచి -తప్పించుకోవటంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. తెగిన విద్యుత్. తీగలు వలన మృతి చెందిన గేదె దాదాపు రూ.1 లక్ష వరకు ఉంటుందని.రైతు తెలిపారు. సదరు రైతు కు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు కోరారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటాలి

**శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**

**శంకర్పల్లి: జూన్ 05: (మన సాక్షి)**



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటాలని శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న భావితరాలకు మనం ఇచ్చే మంచి బహుమతి మొక్కలను పెంచడమేనని అన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ అంజని కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఆనంద్, చంద్రశేఖర్ ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**గజ్వేల్,జూన్05,మనసాక్షి**

గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల ఎస్సీ కాలనీలో ఎర్రవల్లి యాదమ్మ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారుడు ఎర్రవల్లి అశోక్ కు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్,దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు గడ్డమీద ప్రశాంత్, యువమోర్చా నాయకులు బెండ సతీష్,శరత్,అభి తదితరులు పాల్గొన్నారు.

# ఏకపక్ష నిర్ణయాలతోనే నీలం మధు ఓటమి

**రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.నారాయణ ముదిరాజ్**

**అందోలు, జూన్ 05,మనసాక్షి :**

మెదక్ లోకసభ నియోజకవర్గంలో ముదిరాజ్ కులానికి చెందిన నీలం మధుకు జాతీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించినా దాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.నారాయణ ముదిరాజ్ అన్నారు. బుధవారం జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మెదక్ లోకసభ నియోజకవర్గంలో సుమారుగా మూడున్నర లక్షల మంది ముదిరాజ్ కులస్తులు ఉన్నారని, వారి మద్దతు కూడబెట్టుకోకుండా ఏకపక్షంగా ఎన్నికల్లో వెళ్లడం వల్ల గెలుపొందలేకపోయారన్నారు. రాజకీయ పరిజ్ఞానం లేని నాయకుల సలహాలతో ఎన్నికల్లో వెళ్లడం వల్లనే ఫలితాలు ఇలా వచ్చాయన్నారు. భారతీయ జనతాపార్టీ తరపున పోటీ చేసిన ముదిరాజ్ బిడ్డ ఈటెల రాజేందర్ పోటీ చేసి గెలుపొందారన్నారు. బడుగు, బలహీన వర్గాల మద్దతు లేకుండా ఏమి సాధించలేమన్న విషయాన్ని అభ్యర్థులు గమనించాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా పోటీ చేసే అవకాశం వచ్చినప్పుడు అందరిని కలుపుకొని పోవాలని ఆయన సూచించారు.

# బడి బాట ను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, జూన్ 5 మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన బడి బాట ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.రాములు కోరారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ముందు నుంచే విద్యార్థుల బడిలో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 6 నుంచి 19 వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు ప్రత్యేక కార్యచరణ ను రూపోందించినట్లు పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. బడిబాట లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, స్వయం సహాయం సంఘాలు, స్వచ్చంధ సంస్థ ప్రతినిధులు పాల్గొనాలని కోరారు. అదే విధంగా బడిలో చేరిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దుసులు, నోట్ పాఠ్యపుస్తకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రవేట్ కు దీటుగా బోధన, నాణ్యమైన భోజనం, ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కావునా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి.

**నేలకొండపల్లి, జూన్ 5 మన సాక్షి:**



పర్యావరణ పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగాస్వామ్యులు కావాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. మండలం లోని గువ్వలగూడెం, బైరవునిపల్లి, రాజేశ్వరపురం, నాచేపల్లి లోని అమృత సరోవర్ చెరువుల వద్ద ప్రపం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. మెక్కలు పెంపకం ద్వారా ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించవచ్చునని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు, టీఏ, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గ్రీన్ వే ఎన్విరాన్మెట్ -ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీయం.ఆశోక్షాణి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆర్.ఆమోస్.సొసైటీ అధ్యక్షుడు దుద్దెల రవికుమార్, కాసాని నాగేశ్వరరావు. పగిడికత్తుల ఈదయ్య, రేలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల ను సద్వినియోగం చేసుకోవాలి

**చెరువుమాధారం సంక్షేమాధికారి ఆర్. ఓదెలు.**

**నేలకొండపల్లి, జూన్ 5 మన సాక్షి:**



సాంఘిక సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని చెరువుమాధారం ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమాధికారి ఆర్. ఓదెలు సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం వసతి గృహాలలో చేరాలని విస్త్రుతంగా ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రధాన సెంటర్, ప్రభుత్వ పాఠశాలల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకార్యలు కల్పిస్తున్నట్లు పేర్కోన్నారు. 3 వతరగతి నుంచి 10 వ తరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియలో విద్యార్థులకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఉచిత విద్య, నాణ్యమైన భోజనం, ఉచిత వసతి తదితర సౌకర్యాలు -కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బట్టలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, దుప్పట్లు, ట్రంకు పెట్టెలు రగ్గులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బట్టలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, దుప్పట్లు, ట్రంకు పెట్టెలు, రగ్గులు, స్వెట్టర్లు, స్పోర్ట్ షూ, స్టడీ మెటిరియల్ తదితర సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు అడ్మిషన్లు ప్రారంభమైన్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొంది ఉన్నత చదువులతో ప్రయోజకులు కావాలని కోరారు. వసతి గృహాలలో విద్యార్థులను చేర్పించి వారి భవిష్యత్ ను మార్చేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఆధార్ కార్డు జిరాక్స్, కులం, ఆధాయం సర్టిఫికెట్స్ మరియు నాలుగు పాసో ఫోటోలు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహసిబ్బంది పాల్గొన్నారు.

# బ్రెయిన్ ట్యూమర్‌తో 11 ఏళ్ల చిన్నారి మృతి

**మొయినాబాద్: జూన్ 05: (మన సాక్షి):**



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండల పరిధి బాకారం గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. 11 ఏళ్ల చిన్నారి శ్రీజ బ్రెయిన్ ట్యూమర్ తో గత మూడు నెలల నుండి బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం తుది శ్వాస విడిచింది. తండ్రి ప్రవీణ్ కుమార్ వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు వున్నారు. శ్రీజ లేని లోటు ఎవరు తీరుస్తారని తల్లితండ్రులు గుండెలు బాదుకుంటూ ఏడ్చారు.

# బిజెపిని ఆదరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు

**కుల్కచర్ల, జూన్ 05, మన సాక్షి:**



సార్వత్రిక ఎన్నికల ఫలితాల భాగంగా చేవెళ్ల ఎంపీ భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పై లక్ష నలభై మూడు వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందిన సందర్భంగా నమ్మిన సిద్ధాంతం కోసం హిందూ ధర్మ పరిరక్షణ కోసం కరణం ప్రహ్లాద రావు అడుగుజాడల్లో నడుస్తూ... గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి హార్థిక శు భాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలోని భాజపా నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి భార్య తన సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఈ గెలుపు భారతదేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు, ప్రజల సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు బిజెపిని ఆదరించారని అన్నారు. మునుముందు తెలంగాణ రాష్ట్రం లోని ఎదురులేని పార్టీగా తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని ఆదరించి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మండల అధ్యక్షులు చలివేంద్రం మహేశ్వర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ వెంకటేష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాయికాడి వెంకటేష్, కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు వేపూరి గోపాల్, గ్రామ అధ్యక్షులు, పల్లె యాదయ్య, బూత్ అధ్యక్షులు పెరుమాళ్ళ మొగులయ్య, యువ నాయకులు తలారి రాజు,హనుమంతు, బోగారం మాధవులు గౌడ్, బోయిని శ్రీను, బోయిని శ్రీశైలం, చీమ మహేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాజా మారణహెూమానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం

**- పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్**

**సూర్యాపేట,జూన్ 05,మన సాక్షి:**



గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణహెూమానికి వ్యతిరేకంగా ప్రజలు,ప్రజాస్వామికవాదులు గొంతెత్తాలని పి డిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజల జాతి ఆకాంక్షలను అణచివేస్తూ, పాలస్తీనాపై బాంబు ,వైమానిక దాడులు చేస్తూ మారణ హెూమాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమిత దాడుల్లో పాలస్తీనా వైద్యులు చంపబడ్డారని, హాస్పిటల్స్,పాఠశాలలు, కళాశాలలు,లైబ్రరీలు, విశ్వవిద్యాలయాలు బాంబు దాడులలో ధ్వంసమై శిథిలాలుగా మిగిలాయన్నారు.ఇదిలా ఉండగా ఇజ్రాయిల్ తన దురాక్రమనను యదేచ్ఛగా సమర్థించుకుంటున్నట్లు ,తమ రక్షణ కొరకే పాలస్తీనా ప్రజల పై దాడులు చేస్తున్నామని ఇజ్రాయిల్ చెప్పడం అంటే ప్రపంచ శాంతిని ప్రత్యక్షంగా ధ్వంసం చేయడమేనని, వీరి అసలు లక్ష్యం పాలస్తీనా ప్రజలను నిర్మూలించడమే అని స్పష్టం చేశారు.గాజాలో ఇప్పటివరకు దాదాపు ముప్పై అయిదు వేల మంది,ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ లో ఇజ్రాయిల్ సాయుధ బలగాలచే వందలాది మంది పాలస్తీనియన్లు చంపబడ్డారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఆధునిక చరిత్రలో ఇది అతి పెద్ద మారణహెూమమని, ఇది నేటికీ కొనసాగడం అత్యంత విషాదకరం అన్నారు. ఈ మారణహెూమం ద్వారా అమెరికా కంపెనీలు ఆయుధాలు సరఫరా చేసి ఆర్థికంగా లాభపడుతున్నాయన్నారు. నేడు గాజాలో మరణించిన ప్రజలకు సామూహిక ఖననాలు జరుగుతున్నాయనీ ఎప్పుడు, ఎక్కడ ఎలా ఉపద్రవం ముంచుకొస్తుందో, ఇంకా ఎన్ని వేల మంది మరణిస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.ఈ మారనహెూమానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన భారత ప్రభుత్వం సరైన విధానాన్ని అవలంబించడం లేదని,ఇజ్రాయిల్ దురాక్రమణకు మద్దతిస్తుందని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గాజా ప్రజలు చేస్తున్న జాతి పోరాటానికి మద్దతు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, జిల్లా నాయకులు ఎస్ కే రహీం,వీరబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం.

**నారాయణపేట టౌన్, జూన్ 05 మనసాక్షి :-**



జిల్లా కోర్టు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టు ఆధ్వర్యంలో జిల్లా జడ్జి ఎండి అబ్దుల్ రఫీ బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోర్టు ఆవరణలో 50 పూలు, పండ్ల మొక్కలను జిల్లాజడ్జి నాటారు. ఈ సందర్భంగా కోర్టు కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీద గా సత్యనారాయణ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి జిల్లా జడ్జి మాట్లాడుతూ భవిష్యత్తులో మనము చెట్లను పెంచితేనే వాతావరణం పరిపుష్టంగా ఉండి మన జీవన ఆయు ప్రమాణాలు పెరుగుతాయని కాబట్టి ఈ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టును దత్తత తీసుకొని పెంచి పోషించాలని వాతావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, న్యాయవాదులు రఘువీర్ యాదవ్ అబ్దుల్ సలీం, నారాయణ, నందు నామాజీ, సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో జనసేన ప్రభంజనం



**జనసేన పార్టీ నేత మమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్పల్లి,జూన్ 5(మన సాక్షి )**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కంటెంట్ ఎమెలే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ కు కూకట్ పల్లి నియోజక వర్గం జనసేన నాయకులు, వీర మహిళలు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలుపొంది ప్రభంజనం సృష్టించిందని అన్నారు. ఫలితాల్లో వందశాతం స్ట్రైక్ రేట్ సాధించాలన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యం నెరవేరిందని అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీతో కలిసి జనసేన కూటమి బరిలోకి దిగిందని, పొత్తులో భాగంగా జనసేన 21మంది ఎమ్మెల్యేలు, 2 పార్లమెంటు స్థానాలకు పోటీచేసి విజయం సాధించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఘన విజయం అందుకున్న పవన్ కళ్యాణ్ విజయోత్సవం సంధర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటేస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.

# ఈటెల గెలుపుతో నాచారంలో బిజెపి సంబరాలు



**నాచారం,జూన్05,మన సాక్షి**

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యునిగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో అఖండ విజయాన్ని సాధించిన సందర్భంగా నాచారం బిజెపి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పటాకులు కాలుస్తూ స్వీట్లు పంచుతూ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, డివిజన్ అధ్యక్షులు మల్క ప్రకాష్, చంద్రమౌళి, రాగిరి మోహన్ రెడ్డి, నవీన్ కుమార్, రాజి రెడ్డి, నవీన్ గౌడ్, దయ గౌడ్, గోపి, అభిషేక్,చిల్లా అశోక్, శేఖర్ రెడ్డి,నర్సింహా గౌడ్,అనిత పద్మారెడ్డి, మంజులవాణి, వరలక్ష్మి, జ్యోతి రెడ్డి, చెన్నమ్మ, నిత్య మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌ను కలిపిన పోతగాని

**నాచారం,జూన్05,మన సాక్షి**



మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో అఖండ విజయాన్ని సాధించిన ఈటెల రాజేందర్ ని మేడ్చల్ జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంపాల పద్మారెడ్డి, మల్కా ప్రకాష్, హనుమంతు బిర్ ఆధార్, అభిషేక్,చంద్రమౌళి, గంధమల్ల గోపి,క్రాంతి కుమార్,రాజి రెడ్డి, అనిత రెడ్డి, మంజులవాణి, నిత్య మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు.



## ఏపీ అసెంబ్లీ రద్దు..

### గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ

### 9న అమరావతిలో సీఎంగా బాబు ప్రమాణ స్వీకారం

**అమరావతి:** ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ.. గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం సీఎం పదవికి రాజీనామా చేయగా.. దానిని గవర్నర్ ఆమోదించారు. జగన్ రాజీనామాతో ఆంధ్రప్రదేశ్ శాసనసభను రద్దు చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 9న అమరావతిలో సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జూన్ 9న ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో గ్రాండ్ విజయం సాధించిన చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్, బాలకృష్ణ తదితరులకు ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. మెగా ఫ్యామిలీ, దగ్గుబాటి ఫ్యామిలీ, నందమూరి ఫ్యామిలీల హీరోలంతా నెట్టింట శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు చేస్తున్నారు. హీరో రామ్ చరణ్ బాబాయ్ పవన్ గెలుపుపై ఆనందం వ్యక్తం చేశాడు. మా కుటుంబానికి గర్వకారణమైన రోజు.. మీ అద్భుతమైన విజయానికి నా అభినందనలు మై పవన్ కళ్యాణ్ గారూ!" అంటూ %శ% వేదికగా ట్వీట్ చేశాడు. పిఠాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు సినీ నటుడు వెంకటేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. "చారిత్రక విజయం సాధించిన ప్రియమైన పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు. ఈ విజయానికి నీవు సంపూర్ణ అర్హుడివి. ఇదే ఉత్సాహంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నా. పిఠాపురం ఎమ్మెల్యేగారికి మరోసారి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు. చంద్రబాబుకు హీరో కళ్యాణ్ రామ్ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రలో నిలిచిపోయే ల ఘనమైన విజయాన్ని సాధించిన చంద్రబాబు మావయ్యకీ తన హృదయపూర్వక అభినందనలు అని ఆయన ట్వీట్ చేశారు. మీ కృషి, పట్టుదల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నా అన్నారు. అలాగే మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన బాలకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబు ఇంటివద్ద సందడి

### సిఎస్ జవహర్ రెడ్డి, డిజిపి హరీష్ గుప్తా అభినందనలు

### ఎమ్మెల్యేలు, ఎంపిల రాకతో పండగ వాతావరణం

### భద్రతను కట్టుదిట్టం చేసిన అధికారులు



అమరావతి,జూన్5(ఆర్ఎన్ఎ): సార్వత్రిక ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.. బుధవారం ఉదయం చంద్రబాబు నివాసానికి వెళ్లిన ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా.. మర్యాదపూర్వకంగా కలిసి అబినందనలు తెలిపారు. ఇక, చంద్రబాబును కలిసిన వారిలో పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు.. మాజీ డీజీపీ ఆర్పీ ఠాగూర్ సైతం కాబోయే ఏపీ సీఎంకు శుభాకంక్షలు తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబును కలిసేందుకు ప్రభుత్వ ఉన్నతాధికారులు, గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆయన నివాసానికి చేరుకున్నారు. సీఎస్ జవహర్ రెడ్డి, మాజీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ చంద్రబాబు నివాసానికి వచ్చారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపేందుకు అక్కడికి చేరుకున్నారు. పర్యావరణ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చంద్రబాబుని కలిసేందుకు ఉండవల్లిలోని ఆయన ఇంటికి వచ్చారు. అలాగే గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున తరలివచ్చారు. నందమూరి బాలకృష్ణ, కేశినేని చిన్ని, బోండా ఉమా, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, నక్కా ఆనంద్ బాబు, గద్దె రామ్మోహన్, కొలుసు పార్థసారథి.. చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. డోలా బాలవీరాంజనేయ స్వామి, ధూళిపాళ్ల నరేంద్ర, పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, జూలకంటి బ్రహ్మారెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, బోడె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్ తదితరులు వచ్చారు. దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటి వద్ద సందడి వాతావరణం చోటు చేసుకుంది. మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది. సునామీల దూసుకెళ్లింది. వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేసి.. మిగిలిన స్థానాలన్నింటినీ కూటమి తన ఖాతాలో వేసుకుంది. చంద్రబాబు నివాసం వద్ద భద్రతను అధికారులు మరింత పెంచారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు కీలకంగా కావడంతో నేషనల్ మీడియా సైతం చంద్రబాబుకు అత్యంత ప్రాధాన్యమిస్తోంది.

# ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

### చంద్రబాబు, పవన్‌లకు షర్మిల శుభాకాంక్షలు

### ప్రజల ఆకాంక్షలు నెరేవరేలా పాలించాలని సూచన



**విజయవాడ:** రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఈ సందర్భంగా ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్నికల్లో ఓటమిపై స్పందించిన ఆమె బుధవారం విజయవాడ లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఏపీకి ప్రత్యేక హోదా రావాలని, పోలవరంతో సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి కావాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే ఏపీకి రాజధాని నిర్మాణం జరగాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సంక్షేమం, అభివృద్ధి సమానంగా సాగాలని, ప్రజలు ఇచ్చిన ఇంత పెద్ద మెజారిటీతో ముందుకు అడుగు వేయాలని షర్మిల అన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఆలోచన చేసి, ప్రత్యేక హోదా కోసం కట్టుబడాలని, అన్ని విభజన హామీలకు కేంద్రం కట్టుబడాలని.. అలా అయితేనే కేంద్రానికి మద్దతు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ, జనం గొంతుకగా మారిన కాంగ్రెస్ పార్టీ, ఇక మీదట కూడా రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడుతుందని, ప్రభుత్వ నిర్లక్ష్యాలను ఎండగడుతుందని షర్మిల స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి గ్రీన్ చాంపియన్ అవార్డు విజేత లక్షెట్టిపేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




**లక్షెట్టిపేట్ జూన్ 5 (మన సాక్షి)టీ**

తెలంగాణ ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి (తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ) ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో కళాశాలల విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట" గ్రీన్ ఛాంపియన్ అవార్డ్ 2024 ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ అవార్డును ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి , పర్యావరణ అటవీ శాస్త్ర సాంకేతిక రంగాల ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసాద్ ఐఏఎస్, మెంబర్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝూ స్వీకరించారు. కళాశాలలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిరంతరం కొనసాగుతున్న మొక్కల పెంపకం, నీటి వనరుల పొదుపు ,విద్యుత్ పొదుపు, ప్లాస్టిక్ రహిత కళాశాల ప్రాంగణము ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి కళాశాల నందు లక్షెట్టిపేట మున్సిపాలిటీ నందు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు,లక్షట్ పేట నందు నిర్వహించిన" క్లీన్ గోదావరి - సేవ్ గోదావరి "కార్యక్రమానికి లభించిన గుర్తింపు ఇది అని ఆనందాన్ని వ్యక్తం చేశారు ,రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి ప్రముఖ సీనియర్ సామాజికవేత్త ప్రసన్న కుమార్ పర్యవేక్షించి, ప్రశంసించి ఈ కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాల్సిందిగా సూచించారు. ఇదేవిధంగా మరిన్ని కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కళాశాలకు ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సునకు అనుమతి వచ్చినందుకు కళాశాల విద్యాశాఖ మాజీ కమిషనర్ వాణి ప్రసాద్, ప్రత్యేక అభినందనలు తెలియజేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కళాశాల అధ్యాపక ,అధ్యాపకేతర బృందం,విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపికి మెజారిటీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు.

**నారాయణపేట టౌన్, జూన్ 05 మనసాక్షి :-**




పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డి కే అరుణ కు మెజారిటీ ఓట్లు వేసిన ప్రజలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఎన్ని వత్తిడులు,బెదిరింపులు చేసిన దేశం కోసం ధర్మం కోసం ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలిచి బిజెపి అభ్యర్థి డి కే అరుణ కు అండగా నిలిచి పేట నియోజకవర్గం లో అధికార పార్టీ కన్నా 19,820 ఓట్ల మెజారిటీ అందించడం హర్షణీయం అన్నారు. రానున్న రోజుల్లో అండగా నిలిచిన ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. బిజెపి అభ్యర్థి డి కే.అరుణ గెలుపు లో జిల్లాస్థాయి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాలో 10 పదిసార్లు పర్యటించిన ప్రజలు డీకే అరుణకు ఆశీర్వదించి గెలిపించారన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు ఉండాలని జిల్లా అభివృద్ధి కొరకు జిల్లా ఎమ్మెల్యేల కు సహకరిస్తామన్నారు. జిల్లా ఎమ్మెల్యేలు సహకరిస్తే ఎంపీ డీకే అరుణ కేంద్రంతో మాట్లాడి పేటకు సైనిక స్కూల్, రైల్వే లైన్ మంజూరు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతన్ గా పాండు రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, కోశాధికారి సిద్ధి వెంకటరములు పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య పుర కౌన్సిలర్ సత్య రఘుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జవాబుదారీ ప్రభుత్వాన్ని నడుపుదాం

### ఖచ్చితంగా జీతం తీసుకుని పనిచేస్తా

### ప్రజల స్వేదం చిందించిన డబ్బుతో అప్రమత్తంగా ఉంటా

### ఎంపిలు, ఎమ్మెల్యేలతో భేటీలో పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు



అమరావతి:ఎమ్మెల్యేగా తాను పూర్తి జీతం తీసుకుంటానని జనసేనాని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఏపీ ఎన్నికల్లో సంచలన విజయం తర్వాత జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఫలితాలు మరింత బాధ్యత పెంచాయని అన్నారు. 'నేను కూడా ఎమ్మెల్యేగా సంపూర్ణ జీతం తీసుకుంటా. ఎందుకంటే ఈ డబ్బు ప్రజల రక్తం, చమట, స్వేదం నుంచి వచ్చింది. ఆ డబ్బు ముట్టుకున్నప్పుడల్లా నాకు ఆ బాధ్యత అనుక్షణం గుర్తు రావాలి. ఒకవేళ నేను సరిగా పని చేయకుంటే ప్రతి రూపాయికి నన్ను చొక్కా పట్టుకుని నిలదీసే హక్కు ప్రజలకు ఉండాలి. అందుకే పూర్తి జీతం తీసుకుంటాను. ఆ తర్వాత ఇవ్వాల్సింది ఎలాగో ఇచ్చేస్తాను. అందరం కూడా జవాబుదారి ప్రభుత్వం ఎలా ఉంటుందో చూపిద్దాం.' అని పవన్ పేర్కొన్నారు.

ఇది పండుగ చేసుకునే సమయం కాదని.. బాధ్యతతో ఉండాల్సిన సమయమని పవన్ కల్యాణ్ అన్నారు. చట్టాలను చేసేవాళ్లు ఎలా ఉండాలో చూపిద్దామని.. పార్లమెంటుకు వెళ్లేది ప్రజల కోసం పని చేయడానికే అని గుర్తుంచుకోవాలన్నారు. రక్తం ధారబోసిన జనసైనికులు, వీర మహిళలు పార్టీని గెలిపించారని చెప్పారు. 'కేంద్రంలో కీలకం కాబోతున్నాం. ఎంపీలు ఉదయ్, బాలశౌరికి చాలా బాధ్యత ఉంది. ఢిల్లీ జనసేన ఎంపీల కదలికలను ప్రతి ఒక్కరూ పరిశీలిస్తారు. జాగ్రత్తగా ఉండాలి. ఇది అద్భుత విజయం. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గెలవడం చారిత్రాత్మక విజయం.' అని పవన్ పేర్కొన్నారు. ఇప్పుడు ఎంత బాధ్యతగా ఎలా పని చేశామో.. అంతకు మించిన స్థాయిలో ఇక నుంచి కూడా పార్టీ కోసం పని చేయాలని జనసేన నేత నాదెండ్ల మనోహర్ సూచించారు.

## ఉత్తరకాశీలో ఘోర విషాదం..

**న్యూఢిల్లీ:** ఉత్తరకాశీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందంలో నలుగురు మృతి చెందారు. ఉత్తరాఖండ్‌లోని ఎగువ హిమాలయ పర్వతాల్లో సహస్త్రతల్ వద్దకు 22మందితో కూడిన బృందం ట్రెక్కింగ్‌కు వెళ్లింది. వీరిలో నలుగురు మృతి చెందగా.. ఇంకా 18 మంది హిమాలయాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో 5మందిని ఉత్తరాఖండ్ విపత్తు నిర్వహణ బృందాలు కాపాడాయి. మిగతా వారిని కూడా రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టింది. ట్రెక్కింగ్ బృందం గత నెల 29న 22మందితో కలిసి హిమాలయన్ వ్యై ట్రెక్కింగ్ ఏజెన్సీ వద్దకు వెళ్లారు. అయితే హిమాలయాల్లో సుమారు 4,400 మీటర్ల ఎత్తులో సహస్త్రతల్ సరస్సు ఉంది. ఇక్కడకు వెళ్లిన బృందం.. తిరుగు ప్రయాణంలో దారి తప్పారు. ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు విపత్తు శాఖ తెలిపింది. అయితే ఇందులో 18 మంది కర్ణాటకకు చెందిన ట్రెక్కర్లు ఉండగా.. ఒక్కరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ఉన్నారు. వీరందరినీ ముగ్గురు అక్కడే ఉన్న స్థానిక గైడ్లు తీసుకెళ్లినట్లు సమాచారం. వీరంతా ఎంతసేపటికి బేస్ క్యాంపునకు చేరుకోకపోవడంతో ట్రెక్కింగ్ ఏజెన్సీ అప్రమత్తమై చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందడంతో హెలికాప్టర్ సహాయంతో ఎస్డీఆర్ఎఫ్ గాలిస్తున్నట్లు ఉత్తరకాశీ కలెక్టర్ తెలిపారు. ఇదే కాకుండా సహాయక చర్యల కోసం ఇండియన్ నేవీకి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. దారి తప్పిన వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే జాడ తప్పిన ట్రెక్కింగ్ బృందం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఏరియల్ రిస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లు వివరించారు. హెలిప్యాడ్, మట్లీ, హర్సిల్ వంటి సహాయక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతానికి రక్షణ సిబ్బందితోపాటు వైద్య బృందం పంపించినట్లు తెలిపారు. అంతకుముందు ఉత్తరకాశీ, భట్వాడీ ఆస్పత్రులను అప్రమత్తం చేయడంతోపాటు తక్షణ వైద్యం కోసం అంబులెన్స్‌తో పాటు హెలికాప్టర్‌లను పంపినట్లు వివరించారు.

## అవమానాలకు ఎదురునిలిచి దృఢంగా నిలబడ్డావు

### రాహుల్ గాంధీని పొగుడుతూ ప్రియాంక పోస్టు

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్ని అవమానాలు ఎదురైనా దృఢంగా నిలబడ్డావ్ అంటూ రాహుల్ గాంధీని పొగుడుతూ ఎక్స్ వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పట్టించుకోకుండా కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించావు అని రాహుల్‌ను కొనియాడారు. లోక్‌సభ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు అయ్యాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి కేవలం 292 సీట్లతోనే సరిపెట్టుకుంది. ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏకు ఇండియా కూటమి గట్టిపోటీ ఇచ్చింది. ఊహించని విధంగా 234 సీట్లు కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీని పొడుగుతూ పోస్ట్ పెట్టారు. వారు నిన్ను ఎంతగానో అవమానించారు.. అవహేళన చేశారు..వారు ఏం చేసినా సరే నువ్వు ధృడంగా నిలబడ్డావ్, అవరోధాలు ఎదురైనా కూడా వెనక్కి దగ్గలేదు. నీపై అబద్దాలు ప్రచారం చేసినా నీ పోరాటాన్ని ఆపలేదు. ప్రతి రోజు నీపై కోపం చూపించినా నీ దరికి చేరనీయలేదు. వాళ్లందరికీ ఇప్పుడు అర్థం అవుతుంది. నువ్వు మాలో అందరి కంటే ధైర్య వంతుడివి అని మాకు తెలుసు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.